ఆంధ్ర పత్రిక చందా రేటు

	మద్రాసులో	మఫస్సిలు లో
	రు న పై.	రు న పై.
సాధారణ దినములలో విడివి ప్రతి	0-08	—
ఆదివారపు ప్రతి	0-13	—
ఒక నెల	2-65	2-75
3 నెలలు (ముందుగా చెల్లించిన వారికి)	7-75	8-00
6 నెలలు „ „	15-50	16-00
ఒక సంవత్సరం „ „	31-00	32-00

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 107

శనివారం 18-7-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

రు365 లక్షలు ఖరీదుచే సేబియ్యం కొనుగోలుకు పాక్‌తో ఒప్పందం

బదులుకు బదులు సరుకు పరటా పత్రాలపై కరాచీలో సంతకాలు

రావల్‌పిండి, జులై 17:

భారత పాకిస్తాన్‌లు నేడు సరుకు పరటా ఒప్పందాలమీద సంతకాలు పూర్తిచేసుకున్నాయి.

ఇందులో ఒకటి భారత్‌కు పాకిస్తాన్ బియ్యం సరఫరాకు సంబంధించింది. దీని ప్రకారం పాకిస్తాన్ భారత్‌కు 3.65 కోట్ల రూపాయల బియ్యాన్ని సప్లయి చేస్తుంది. ఇందుకు బదులు భారతదేశం పాకిస్తాన్‌కు అంతే విలువకు బొగ్గును, రైల్వే సామగ్రులను, ఇంకా ఇతర సరుకులను సరఫరా చేస్తుంది.

రెండో ఒప్పందం ఉభయదేశాల మధ్యఫలాల పరటాకు సంబంధించింది. దీని ప్రకారం భారత్ పాకిస్తాన్‌కు 50 లక్షల రూపాయల పండ్లను, పాకిస్తాన్ భారత్‌కు 50 లక్షల రూపాయల పళ్ళను సరఫరా చేసుకుంటాయి.

బియ్యానికి సంబంధించిన ఒప్పందంపై పాకిస్తాన్ ఆహారశాఖ కార్యదర్శి శ్రీ కుర్షిద్ భారత ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ జై. టి. షా తమ తమ దేశాల తరఫున సంతకాలు చేశారు.

పాకిస్తాన్ భారత్ సరఫరాచేసే బొగ్గు, ఇతర సరుకులకు సంబంధించిన పత్రంమీద, పళ్ల ఒప్పందంమీద పాకిస్తాన్ తరఫున శ్రీ ఎం. అస్లామ్, భారత్ తరఫున శ్రీ షా సంతకాలు చేశారు.

డా॥ డి. ఎస్. కొఠారి

విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం అధ్యక్షుడు: విద్యావిధాన సంస్కరణల సంఘం అధ్యక్షుడుగా నియమితులైనారు.

శాసనపరిషత్ ఉపాధ్యక్షుని ఎన్నిక

కాంగ్రెసు అభ్యర్థిగా ఆనందం నామినేషన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 17: శ్రీ మామిడిపూడి ఆనందంపేరును శాసనపరిషత్ ఉపాధ్యక్షపదవికి కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నుకోవడానికి ప్రభుత్వ కార్యదర్శి శ్రీ జి. వి. చౌదరి ఎదుట సహకారశాఖమంత్రి శ్రీ తోట రామస్వామి అభ్యర్థిపత్రాన్ని దాఖలుచేశారు. వారి ప్రతిపాదన ఉత్తమముగా బలపరచబడింది. ఇవాళ ప్రశ్నల కాలానంతరము శ్రీ మామిడిపూడి ఆనందం ఉపాధ్యక్షపదవికి ఎన్నుకోబడినట్లు పరిషత్ అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు ప్రకటిస్తారని తెలుస్తోంది.

ఎన్నికఫలితము ప్రకటన అనంతరము పురపాలకసంఘాల బిల్లుపై పరిషత్‌వారు చర్చ చేస్తారు.

నీటిమార్గాల నిర్మాణం నిర్వహణ బిల్లు

హైదరాబాద్, జులై 16: ఆంధ్రప్రదేశ్ శాసన సభ నేడు నీటి మార్గాల నిర్మాణం, నిర్వహణ బిల్లును ప్రాంతీయ సంఘానికి పంపటానికి నిశ్చయించారు.

ఆహార ధాన్యాలలో ప్రభుత్వ వ్యాపారానికి సంబంధించి శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (కమ్యూ) తెచ్చిన తీర్మానమును సభవారు నిరాకరించారు.

హరిజనులకు ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, జులై 16: హరిజనుల బభ్యబందులను గూర్చి పరిపాలనలో ప్రాతినిధ్యముగూర్చి పరిశీలిస్తామని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శాసనసభలో హరిజన సభ్యుల రాయబారమునకు హామీ ఇచ్చారు.

మంత్రివర్గంలోను, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లోని హరిజనులకు ప్రాతినిధ్యము గురించి రాయబారవర్గం విన్నవించారు. తొల్త మండలికి విధిని పురరుద్ధరించాలని బిల్లు పరిశీలన సెలెక్షన్ సంఘాలలో తగినంత ప్రాతినిధ్యము కల్పించాలని కూడా రాయబార వర్గంవారు కోరారు.

రాజకీయ స్థాయిలో అవినీతి నిర్మూలనం

ముందు కాంగ్రెస్ విధానం తేలవలసి వున్నదని నందా: కంట్రాక్టర్లతో చర్చలు

న్యూఢిల్లీ, జూలై 17: రాజకీయస్థాయిలో అవినీతి నిర్మూలనానికి ఇతర పక్షాల సహాయాన్ని కోరటానికి ముందు కాంగ్రెస్ తన విధానాన్ని రూపొందించుకోవాలని శ్రీ గుల్జారీలాల్ నందా అన్నారు.

సంతానం కమిటీ సిఫార్సుల దృష్ట్యా రాజకీయస్థాయిలో అవినీతి నిర్మూలన గురించి తాము నివేదికను అప్పుడు కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకు అందజేశారనీ, ఆ సిఫార్సులనూ, ఈ నివేదికనూ బోర్డుపై చర్చించేందుకు ఆ బోర్డు ప్రత్యేక సమావేశం ఒకటి జరగవచ్చునని కూడా శ్రీ నందా అన్నారు.

మొత్తంమీద అవినీతి నిర్మూలనానికి ప్రభుత్వం ఇప్పటి కప్పుడే తీసుకున్న చర్యలు మంచి అభిప్రాయాన్ని కలుగజేశాయి. ఈ కృషిలో ఫిర్యాదులుచేసే ప్రభుత్వానికి లోబడ్డ చేదురు ప్రజలకు పదవాదనమితి ఒకసాధనం అయింది. పూర్వపు నిస్పృహ తొలగిపోయింది. అవినీతిగురించి ప్రజల ఫిర్యాదులు ఇప్పుడు పరిశీలింపబడగలుగుతున్నాయి. సమితి కృషిని సమర్థించే ప్రజలు కలకాలం సమీక్షించుకొంటూ వుండవచ్చు. రాష్ట్రాలన్నిటితో ఇటువంటి సమితులు ఏర్పడి పరిపాలనలో అవినీతిని నిర్మూలించేందుకు తోడ్పడగలవని ఆశిస్తున్నాను అని శ్రీ నందా అన్నారు.

కంట్రాక్టర్లతో చర్చలు

ఈ అవినీతి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శ్రీ నందా నేడు దేశంలోని ప్రముఖ కంట్రాక్టర్లతో చర్చలు సాగించారు. ఈ సమావేశానికి పలు ప్రదేశాలలోని కాంట్రాక్టరు పని నిర్వాహకుల సంఘాల ప్రతినిధులువచ్చారు. దేశీయ వ్యవహారాలశాఖ పనులు, గృహనిర్మాణ శాఖల తాలూకు ఉన్నతోద్యోగులు, కేంద్ర పబ్లిక్‌వర్క్స్‌శాఖ చీఫ్ ఇంజనీరు, ప్రత్యేక పోలీసుశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ హాజరైనారు.

కట్టడపు పరిశ్రమలో అవినీతి నిర్మూలనానికి ప్రభుత్వ మూ కంట్రాక్టర్లుకలిసి కృషిచేయాలని అంగీకరించబడింది.

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ 16 వ తేదీ సాయంత్రం సత్యమూర్తిభవన్‌లో శ్రీ కామరాజు 62 వ జన్మదినోత్సవ సందర్భమున 'ప్రజాస్వామ్య సామ్యవాదం' పై మూడు రోజుల గోష్ఠిని ప్రారంభించారు. శ్రీ కామరాజు, శ్రీ జయప్రకాశ్ మాట్లాడుకుంటున్న దృశ్యం



భారత్ మనస్సుకు కష్టంగా కామన్వెల్తు ప్రధానులసభ సమాప్తి

ప్రకటనలో భారత్ - పాక్ సంబంధాల ప్రసక్తిపై తికమక: దానికి పెద్ద అర్థంలేదని టి. టి. కె.

లండన్, జులై 17:

భారత పాకిస్తాన్ సంబంధాలనుగురించి, ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌లు యితరత్రా చేసివున్న ప్రకటనలను కామన్వెల్తు ప్రధాన మంత్రుల అధికార ప్రకటనలో ఉట్టంకిస్తారనే విషయం చివరవరకు తెలియకపోవటంచేత, భారతదేశానికి సంబంధించినంతవరకు యీ సమావేశం కొంతవరకు సందిగ్ధంగాను, మనస్సుకు కష్టంగాను, అవమానకరంగాను, అపజయాలతోను అఖరైనట్లు చెప్పవలసిఉంది.

భారత పాకిస్తాన్ సంబంధాలనుగురించి 39 మాటలతోకూడిన యీ ప్రస్తావన మొదటిసారి చదివినప్పుడు ప్రమాదరహితంగానే కనిపించినా, దాని పరిణామాలు అస్పష్టంగా ఉండటమేకాక, 'అవును', 'కాదు' అని భ్రష్టితమైన సమాధానాలు చెప్పటానికి సాధ్యంకాని అనేక ప్రశ్నలను అది లేవదీస్తున్నది.

ఈ వాక్యం నిజంగా పైకి కనుపిస్తున్నంత నిరుపద్రవకరమే అయితే, అసలు దానని అధికార ప్రకటనలో తీసుకొని రావలసిన అవసరం ఏమిటి? దానిని చేర్చటంవల్ల సరి కదలదేమిటి? అనేది ముఖ్యంగా ఆలోచించవలసి ఉంది.

దీని తరువాత పేరా, సభ్యదేశాల వాదాలలో కామన్వెల్తు మధ్యవర్తిత్వాన్ని గురించి పేర్కొంటున్నట్లు మనము తెలుసుకున్నప్పుడు యీ విషయం మరింత తికమక కలిగిస్తుంది.

ఏది ఏమైనప్పటికీ పాకిస్తాన్ ఒక విజయాన్ని సాధించిందన్నదిమాత్రంస్పష్టం.

ఈ ప్రస్తావన పాకిస్తాన్ కోరికమేరకు లేకపోయినా అసలు యీ విషయం ఉదహరించబడకుండా ఉండేటట్లు భారతదేశం చూడవలసింది. ఆఖరుకు నలుగురూ ఆమోదించిన యీ ముసాయిదాను అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సమర్పించినప్పుడు భారతదేశం గట్టిగానే ప్రతిపాదించింది.

ప్రకటన పాఠంలో కాశ్మీర్ అన్నపదం ఎక్కడ కనిపించక పోయినప్పటికీ యీ ఉభయదేశాల "సమస్య" లను గురించి యీ ప్రకటన ప్రస్తావిస్తున్నప్పుడు ఆ సమస్య కాశ్మీర్ అని అందరికీ అవగాహన అయింది.

కాశ్మీర్ సమస్య సారాంశాన్ని యీ సమావేశం ఏ ఘట్టంలోను చర్చించలేదని భారతీయవర్గాలు (బిటిష్‌వర్గాలు చెపుతున్నారు.

కాశ్మీర్ వివాదంయొక్క మంచి చెడులను గురించి ప్రధానమంత్రులు పరిశీలించారన్న పాక్‌వాదం కేవలం నిరాధారమైనది. పైగా అది తప్పుమార్గాన్ని పట్టించేదిగా ఉంది. పైగా ఆ సమయంలో భారతదేశం వ్యక్తం చేసిన అభిప్రాయాలను, యీ ప్రకటనలో చేర్చలేదు.

దీనినిబట్టి యిదివరలో జన్మదాలేని కొత్త సంప్రదాయం ఒకటి వెలుగొస్తున్నట్లు కామన్వెల్తుదేశాల అంతరంగిక వ్యవహారాలనూ వివాదాలనూ చర్చించకుండా ఉండే సిద్ధాంతానికి స్వస్తిచెప్పినట్లు యీ ప్రకటన సూచించేస్తున్నదా అనే తెంపులేని సందేహం ఒకటి కలుగుతున్నది.

టి. టి. కె. వివరణ

కామన్వెల్తు ప్రధానుల సభకు హాజరైన భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న యిక్కడ భారతీయ పత్రికావిలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ, భారత పాకిస్తాన్ సమస్యల సర్దుకొనుటనుగురించి ప్రధానమంత్రుల సమావేశప్రకటనలో ప్రస్తావించటం, సంప్రదాయ విరుద్ధమే అయినప్పటికీ, సమావేశం తెలుపవలసిన ప్రకటనలను అందులో ఉదహరించటానికి తాను అభ్యంతరం చెప్పలేపోయానని విదితంచేశారు.

"అది అవసరమేగావచ్చు. కాని దానికి నేను అభ్యంతరం చెప్పటం సాధ్యంకాదు" అన్నారు.

వెనుటి సమావేశాల్లో అలాంటి ప్రకటన ఒకదానిని చేర్చవలసినట్లు, అది ప్రతిఘటించబడినట్లు చెప్పటానికి దాఖలా ఏదీలేదు.

"అది నిష్ప్రయోజన మనటంలో సందేహంలేదు. అధికార ప్రకటనలో ప్రస్తావించటం ఏవిధమైన అర్థాన్నీ స్ఫురింపజేయదు, దానికి ఏ విధమైన ప్రాముఖ్యం గూడా లేదు." అని శ్రీ కృష్ణమాచారి చెప్పారు.

భారత, పాకిస్తాన్ సమస్యలను పరిశీలించే సమయంలో అందరి మనస్సులలోను కాశ్మీర్ ఉండన్న బ్రిటిష్ ప్రధానమంత్రి సర్ అలెక్ వివరణను గురించి ఒక విలేఖరి ప్రశ్నించగా, "ఇతరుల మనస్సులలోని విషయాన్ని ఆయన, నాకంటె బాగా గ్రహిస్తారు. అయినా ప్రధానులు, లక్ష్యసిద్ధాంతాలని వేసుకొను.

భారత పాకిస్తాన్ వివాదంనుగురించిన ప్రస్తావనను ప్రకటనలో ఉట్టంకించటానికి ఆమోదించే టట్లు భారతదేశాన్ని లభ్యపెట్టారనే భావం, గోచరించిందా? అన్న ప్రశ్నకు భారత ఆర్థికమంత్రి జవాబిస్తూ, "సమావేశంలో పేర్కొన్న విషయాలను గమనించకుండా ఉండటం కామన్వెల్తులోని స్వేచ్ఛదేశానికి సుఖంకాదు, సమావేశం వెలువడ జరిగిన వేరు విషయాన్ని గమనించినట్లయితే సంతృప్తిని యిచ్చే సభ్యులు కోరేట్లయితే, అందుకు మనము సంతోషించేటట్లు వివరించవలసిన అవిలేదు," అన్నారు.

కామన్వెల్తు సభ్యులమధ్యగల వివాదాలలో కామన్వెల్తు దేశాలు మధ్యవర్తులుగా పనిచేయటాన్నిగురించి యీ ప్రకటనలో ప్రస్తావించటంపై ఒక విలేఖరి ప్రశ్నించగా అలాంటి మధ్యవర్తిత్వాన్ని భారతదేశంగాని, పాకిస్తాన్‌గాని కోరలేదని శ్రీ కృష్ణమాచారి లిపారు.

సింహళం పూనికపై యీసారి చేర్చబడ్డదంటూ, దానిని చేర్చాలన్నప్పుడు, భారత, పాకిస్తాన్ సమస్యలకు సంబంధించిన వాక్యం తరువాతనే రాగలదన్నారు కామనెల్తు ప్రధానుల సమావేశం తుది ప్రకటన, కాశ్మీర్, మలేషియాలను వరుసగా ప్రస్తావిస్తుందని యీ సమావేశం తాలూకు అధికార ప్రతినిధి తప్పుదారి పట్టించే పద్ధతిలో మొన్న ఒకసూచన చేసినందుకు, కామన్వెల్తుసంబంధాలమంత్రి శ్రీ డంకన్ శాండిస్‌కు లాంఛనంగా విరసన తెలిపారా? అని యింకో విలేఖరి ప్రశ్నించారు. దీనికి శ్రీ కృష్ణమాచారి జవాబిస్తూ, తాను మొన్న సాయంత్రం సర్ అలెక్‌ను కలుసుకున్నప్పుడు యీ సమావేశాన్ని గురించి ఒక ఉద్యోగి విలేఖరుల గోష్ఠిలో విషయాన్ని 'మెలిలి'చెప్పినట్లు అది తప్పనంతి అయినట్లు స్పష్టంచేసి ఉన్నానన్నారు.

అధ్యక్షుడు అయూబ్ తనకు నచ్చారని, ఆయన తనతో మాట్లాడిన ధోరణిగూడా తనకు నచ్చిందనే యింకో ప్రశ్నకు శ్రీ కృష్ణమాచారి సమాధానం చెప్పారు.

సంయుక్త సోషలిస్టు పార్టీలో జె. పి. చేరరు

న్యూఢిల్లీ, జులై 16: సర్వోదయనాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను సంయుక్త సోషలిస్టు పార్టీలోకి లాక్కొరావడానికి డా॥ లోహియా చేసిన ప్రయత్నం విఫలమైపోయింది.

ఈ ఇద్దరు నాయకులు నిన్న సమావేశమైనారుగాని, ఒప్పందానికి రాలేపోయినారు. కాంగ్రెస్‌లోవున్న సోషలిస్టు శక్తులను గట్టిగా బలపరచవలసిన అవసరాలను శ్రీ జయప్రకాశ్ గుర్తించడంవల్లను, సోషలిస్టులంతా కలిసి కాంగ్రెస్ వినాశం కావాలని డా. లోహియా భావిస్తున్నందువల్లను ఈ మంతనాలు విఫలం అయినట్లు తెలుస్తున్నది.

ఈ మంతనాల అనంతరం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తాను రాజకీయపక్షాలకు, ఉద్యమాలకు దూరంగా వుండదలచుకున్నట్లుగా జయప్రకాశ్ నిశ్చయించేశారు.

అయితే ప్రజాస్వామ్య సామ్యవాదశక్తులను బలపరచడానికి తప్పకుండా పనిచేస్తానన్నారు.

హైదరాబాద్, జులై 16: సరోకాలం వచ్చినందున సహాయ చర్యలు, రోడ్లమీదపడిన చెట్లను తొలగించుటకు భద్రత లేని ఇళ్లను పడగొట్టుటకు, రోడ్లమీద ఆటంకాలను తొలగించుటకుగాను మునిసిపలు కార్పొరేషన్ ఒక అత్యవసర సహాయదళమును ఏర్పాటు చేసింది. దారుల్‌షఫాలోని సిటీ ఇంజినీరు కార్యాలయంనుండే ఈదళము జులై 13 నుంచి పని చేస్తున్నది.

సమగ్రమైన రెవిన్యూ బిల్లు

ప్రభుత్వ సంకల్పం: రామచంద్రారెడ్డి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 15: 1964 వ సంవత్సరపు రెవిన్యూ చట్టాలు సవరణ బిల్లుపై చర్చకు రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు సమాధానమిస్తూ ఏలైనంత త్వరగా సమగ్రమైన రెవిన్యూ బిల్లును ప్రతిపాదించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదన్నారు. దాని పరిశీలన చివరి దశలో ఉన్నట్లు వెల్లడించారు.

ఇప్పుడు అమలులోవున్న 1864 వ సంవత్సరపు రెవిన్యూ చట్టాలు క్రింద నిజమైన బాధితులకు ప్రభుత్వం కాని రెవిన్యూ బోర్డుకాని ఎటువంటి సహాయం ఇవ్వలేక పోతున్నది. కలక్టరు ఉత్తరువును, ప్రభుత్వం, రెవిన్యూ బోర్డు పునఃపరిశీలించే అధికారం క్రింది అధికారి ఉత్తరువు, నిర్ణయం పునఃపరిశీలనతో వరకు అమలు కాకుండా నిలిపి ఉంచే ఏర్పాటు ఉండాలని ప్రభుత్వం యించి పై బిల్లును తలపెట్టింది.

బోర్డు స్టాండింగ్ ఆర్డర్‌లను ప్రచురించవలసిన శ్రీ వావిలాల, శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు మాచించారు.

4-వ ప్రణాళికఖర్చు రు 650 కోట్లు

ముఖ్యమంత్రి ప్రకటన: గ్రామీణ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జులై 17:

నాల్గవ ప్రణాళిక, రాజ్యాంగములోని సాంఘిక లక్ష్యాలకు రూపకల్పనగా వానిని సాధించుటకు ఒక అడుగుముందుగా వుండాలని నాల్గవ ప్రణాళిక ముసాయిదా పత్రాల ప్రథమ సంపుటికి ఇచ్చిన సందేశములో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ప్రణాళికలలో గ్రామీణ అభివృద్ధి గూర్చి ప్రత్యేకశ్రద్ధ వహించాలని ఆయన చెప్పారు.

నాల్గవ ప్రణాళికకు రాష్ట్రంలో 650 కోట్లు ఖర్చుఅవుతుందని తొలిఅంచనా తేలినట్లు ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ నగర్‌లో లాఠీచార్జి

శ్రీనగర్, జులై 16: ఇవాళ 144వ సెక్షన్ క్రింద జారీ అయిన నిషేధాజ్ఞ ఉల్లంఘించి బహిరంగ ప్రదర్శనకు దిగిన 100 మంది విద్యార్థులపై లాఠీచార్జి చేశారు. ఈ విద్యార్థులు కాశ్మీర్ స్టూడెంట్స్, యూత్‌లీగ్ సంస్థకు చెందినవారు.

నగర సరిహద్దులలోపల ఎటువంటి సభలూ, వూరేగింపులూ జరుపరాదని నిషేధిస్తూ ఈ ఉదయమే 144వ సెక్షన్‌క్రింద ఉత్తర్వు జారీ అయింది.

హైదరాబాదు నగర పాలక సంఘం

ప్రతిపక్ష సభ్యుల సమష్టి కార్యక్రమం

"(ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జులై 15: కొత్తగా ఎన్నికైన నగరపాలక సంఘం ప్రతిపక్ష సభ్యులు సమావేశమై నగర పాలక సంఘంలో సమష్టిగా వ్యవహరించే నిమిత్తం ఒక కార్యక్రమం రూపొందించేందుకు 7 గురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

సమావేశానికి పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు శ్రీ వీరేంద్ర బహదూర్ పెహాగడే అధ్యక్షత వహించారు.

ఉపసంఘంలో దిగువ సభ్యులు ఉంటారు: శ్రీయుతులు ఇ. వి. పద్మనాభన్, రాధాకిషన్ జైస్వాల్, గణేశ్‌సింగ్, వెంకటేశ్వరరావు, పి. బాలకృష్ణ, జి. నరసింగరావు.

పౌర హక్కుల సంఘం కార్యదర్శి శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ కూడా ఉప సంఘ సభ్యులుగా నియుక్తులయ్యారు.

ప్రతిపక్ష నాయకుడు సహా, ఉప నాయకుడు, సచేతక్, ఉప సచేతక్ మొదలైన కార్యవర్గ సభ్యుల ఎన్నిక 19 వ తేదీన జరుగుతుంది.

సమావేశంలో శ్రీయుతులు ఎం. సాంబమూర్తి, కె. ఆర్. అబ్బయ్య, ఎం. హనుమంతరావు ప్రభృతులు ప్రసంగించారు. నగరపాలక సంఘంలో సమైక్య ప్రతిపక్షాన్ని బలపరచవలసిన ఆవశ్యకతను గూర్చి ప్రసంగించారు.

ఒరిస్సా మంత్రి రాజీనామా

ఉపసంహరించుకోమని ముఖ్యమంత్రి హితవు

కటక్, జులై 17. "రాజీనామాను ఉపసంహరించుకోవలసిందిగా వర్కు, రవాణా శాఖల మంత్రి శ్రీ హరిహరసింగ్‌కు నచ్చచెప్పడానికి తుదిసారిగా ప్రయత్నం చేస్తున్నాను. ఆయన అలా చేయకపోతే, ఆయన రాజీనామాలేఖను కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుకు పంపుతాను. ఆ తరువాత ఆయన రాజీనామాలేఖ అంగీకరించబడవచ్చు." అని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిత్రా నిన్న యిక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ మిత్రా రూర్కెలానుండి నిన్న తిరిగి వచ్చాక గవర్నర్ శ్రీ ఖోస్లాను కలుసుకున్నారు. మంత్రి శ్రీ హరిహర్‌సింగ్ రాజీనామా విషయాన్ని ముఖ్యమంత్రి గవర్నర్‌కు తెలియచేసినట్లు తెలుస్తున్నది.

విజయవాడ పేరుప్రతిపత్తులు

కేంద్రమంత్రి డాక్టర్ రావు అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జులై 15: ఇటీవలి గృహదాహ కాండతో విజయవాడ పట్టణం దేశంలో ఎంతో అసభ్యాతి పాలు అయినదని, ఈ అప్రతిష్ఠనుంచి బయటపడాలంటే ఈ పట్టణం పౌరులలోని అనైక్యతమత్సరం, కోపతాపాలు పోయి మంచి వాతావరణం పరస్పర స్నేహం పెంపొందవలసి ఉన్నదని నిన్న సాయంకాలం ఇక్కడ పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర నీటిపారుదల విద్యుత్ సహాయకమంత్రి డాక్టర్ కె.ఎల్. రావులన్నారు.

ఈ పట్టణ గౌరవాన్ని నిలబెట్టే బాధ్యతలు సహించాలని కాంగ్రెస్ వాదులకు విజ్ఞప్తి చేస్తూ శ్రీ రావు ఇలా అన్నారు: "ఈ పట్టణంలో అనైక్యతమత్సరం, కోపాలు ఎక్కువ. ఈ రెండూ పోతేతప్ప పట్టణం బాగుపడదు.

స్మృతి చిహ్నం!

శ్రీమతి కమల: 11 సం॥క్రింద అస్మాత్తుగా తన 21 ఏటనే స్వర్గస్థులయ్యారు. మమ్ములను గాఢాంధకారములో ముంచేసి మాకు దూరమై పోయినటువంటిమా 'అమ్మదు' స్మృతిచిహ్నంగా!...సీతంరాజు (తిరిపమురావు, బాలకృష్ణ(వాకపూరు)రామారావు(మద్రాసు)

టెండరు నోటీసు

నరసరావుపేట మునిసిపాలిటీ

ఈ క్రింద తెలుపబడినవానిని సరఫరా చేయుటకై సీలువేయబడిన టెండర్లు ఈ క్రింది సంతకపుదారునిచేగాని, లేక వారిచే అధికారము పొందిన వారిచేగాని, నరసరావుపేటలో 20-7-64 వ తేదీ సా॥ 4 గంటలవరకు తీసుకొనబడును. టెండరు చేయగోరువారు రూ. 50-00 లను ధరావతు సొమ్ముగా వెళ్లింపవలెను.

వరుస నెం.	పని వివరము	కావలసిన సంఖ్య
1.	ఇనుప చక్రములతో 6'×4' సైజులో చేతితో లాగబడే రెండు చక్రముల లగేజిట్రక్కు	ఒకటి
2.	గట్టి రబ్బరుచక్రములు కల్గిన 2¼ ఘనఅడుగుల పరిమాణముగల రెండు చక్రముల బ్రష్‌రోప్.	రెండు
3.	టిబుమెన్ హేండ్ మిక్సర్.	ఒకటి
4.	50 గ్యాలన్లు పరిమాణములో గట్టిరబ్బరు చక్రములు కల్గిన హేండ్‌వాటరింగ్ టబుటము	ఒకటి

మునిసిపల్ ఆఫీస్, పద్మారావుపేట, 6-7-1964 } ఎం.ఎస్. వరప్రసాద రావు, కమీషనరు.

రేడియో ఇంజనీరింగ్- [illegible] కోర్సు-నాలుగేండ్లు-[illegible] ప్రవేశము-ఇంటర్ - 16 యేండ్ల [illegible] సంస్థ-National Radio Electronics Institute. Venkatesa Agaharam Mylapore. Madras—4. ప్రాస్పెక్టస్ 50 పైసలు.

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (1956, లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ చట్టం ప్రకారం స్థాపింపబడినది)

మద్రాస్ డివిజనల్ ఆఫీసు

శ్రీ ఆర్. గోవిందయ్యనాయుడు, అరూరు, (సయా)నాయుడుపేట(RS)వారి జీవితంపై నాన్‌గ్రూప్ ఇన్సూరెన్సు పాలసీ జారీచేసిన 56311379 నెంబరు పాలసీపాయిన్టు నోటీసు వచ్చినందున, యీ ప్రకటన తేదీ మొదలు ఒక నెలలోగా ఆక్షేపణలు రాలేనట్లయితే డూప్లికేటు పాలసీ జారీచేయబడును.

మద్రాసు, 17-6-64 } సం. కె.ఎస్. రామమూర్తి, డివిజనల్ మేనేజరు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ

మెట్రిక్యులేషను పరీక్ష

1965 సం॥ మార్చి-ఏప్రిల్‌లో జరుగు పరీక్ష లగాయితు (1) పరీక్షకు హాజరయ్యే సంవత్సరము అక్టోబరు 31 వ తేదీనాటికి 15 సంవత్సరములు పూర్తిఅయిన వయస్సు గలిగిన అభ్యర్థులు మెట్రిక్యులేషన్ పరీక్షకు ప్రయివేటుగా పదిని హాజరగుటకు అనుమతింపబడుదురు. మరియు (2) మెట్రిక్యులేషన్ పరీక్షకు భాషేతర పాఠ్యభాగములో (పశ్న పత్రములన్నియు ఇంగ్లీషు. తెలుగు, తెండింటి యందు కూర్చబడును.

(సం) ఎం. రామానుజరావునాయుడు, తిరుపతి, 14-7-64 || రిజిస్ట్రారు.

దండకారణ్య-బలంగీర్-కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

టెండరు నోటీసు నెం. BR/KB/5 తేది 8-7-1964

కోరాపుట్ సమీపమున ఏరో ఇంజన్ ఫ్యాక్టరీ ఉపయోగార్థమై రైల్వే సైడింగును నిర్మించు నందర్భమున ఈ దిగువ తెలిపిన పనులకు అనుభవముగల కంట్రాక్టరులవద్దనుండి వేరు వేరు సీలు వేసిన టెండర్లు నిర్ణీత పారములలో ఇంజనీర్-ఇన్-చీఫ్, డి.బి.కె. రైల్వే ప్రాజెక్టులు, బొర్రా పి.ఒ., విశాఖపట్నం జిల్లా వారిచే కోరబడుచున్నవి.

వరుస నెం.	పని వివరము	టెండరుతోపాటు డిపాజిటు చేయవలసిన రూపాయల సొమ్ము	టెండరుతోపాటు చేయవలసిన సెక్యూరిటీ డిపాజిట్టు
1.	కొలాల్ నదిపై పెక్షన్ II లో 1×150 అడుగుల మేజరు బ్రిడ్జిని 2×40 అడుగుల గర్డర్ స్పానులతో (గర్డర్స్ మినహా) నిర్మించుట	రు. 2,170/-	రు. 6,580/-
2.	మేజర్, మైనరు బ్రిడ్జుల నిర్మాణమున మట్టిపనియించుట, ఇతరచిన్నపనులు:		
	ఎ. పెక్షన్ I నందు Ch 34300 నుండి Ch 20366 వరకు.	2,356/-	7,144/-
	బి. పెక్షన్ II నందు Ch 20366/0 నుండి Ch 13000 వరకు.	3,625/-	10,875/-
	సి. పెక్షన్ III నందు Ch 13000 నుండి Ch 20000 వరకు.	3,500/-	10,500/-
	డి. పెక్షన్ IV నందు Ch 20000 నుండి Ch 37000 వరకు.	2,500/-	7,500/-

క్రింద తెలిపినవారి ఆఫీసునందు టెండర్లు 18-8-64 తేది మ॥ 3 గంటలవరకు అందుకొనబడి, అదే రోజు మ॥ 3-30 గంటలకు తెరవబడును. పై పనులకు టెండరు డాక్యుమెంట్లు, కాంట్రాక్టు షరతులు వగైరాలకు అన్ని పెక్షనులకు రు. 25/- (ఇరువది అయిదు రూపాయలు మాత్రము) (తిరిగి యివ్వబడదు) లను చీఫ్ క్యాషియర్, డి.బి.కె. రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరువారికి స్వయముగా గాని లేక మనీ ఆర్డరుద్వారాగాని చెల్లించి పదరు రసీదును క్రింద తెలిపిన వారి కార్యాలయమునందు దాఖలు పరిచి అన్ని పని రోజులలోను 17-8-64 తేది వరకు పొందవచ్చును.

ఇంజనీర్-ఇన్-చీఫ్,
దండకారణ్య-బలంగీర్-కిరిబురు రైల్వే ప్రాజెక్టులు,
బొర్రా.

జిల్లా పరిషత్, నెల్లూరు — టెండరు నోటీసు

1964-65 సంవత్సరమునకు "CARE ఫుడ్ కమాడిటీలను" రవాణాచేయుటకు కవాణా సంస్థలనుండియు, లారీ యజమానులనుండియు సీలువేసిన టెండరులు క్రింది సంతకపుదారునిచే కోరబడుచున్నవి.

(1) నెల్లూరు రైల్వే స్టేషనునుండి దర్గామిట్ట నెల్లూరులోనున్న జిల్లా పరిషత్ గోడౌనుకు చేర్చుటకు, లోడింగ్ మరియు అన్‌లోడింగ్ ఛార్జిలతోసహా.

(3) 1964-65 సంవత్సరమునకు జిల్లా పరిషత్ గోడౌనునుండి జిల్లాలోని పంచాయితి సమితి బ్లాకులకు చేరవేయుట, లోడింగ్ మరియు అన్‌లోడింగ్ ఛార్జిలతో సహా.

టెండరు కాలమునందు రవాణా చేయవలసిన వస్తువుల పరిమాణము ఈ క్రింది విధముగా మండును.

పాలపొడి	—	48,000 కార్టన్స్
కార్న్‌మీల్	—	84,000 బస్తాలు
నూనె డబ్బాలు	—	10,000 కార్టన్స్

టెండరులను వేర్వేరు సీలువేసిన కవరులలో "Tenders for the transport of "CARE" food Commodities" అని వ్రాసి క్రింది సంతకపుదారునికి పంపవలయును. టెండరులను రిజిస్టర్డ్ పోస్టు అక్నాలెడ్జిమెంటుతోపాటు పంపవలయును. లేక స్వయముగా సెక్రటరీ, జిల్లా పరిషత్తు నెల్లూరివారికి 31-7-1964 తేది సా॥ 4 గంటలలోగా దాఖలుచేయవచ్చును. ఆ తేదీకి తరువాత వచ్చు టెండరులు నిరాకరించబడును.

టెండరు వివరములు మరియు ఫారములు కావలసినవారు రు. 2/-లను జిల్లా పరిషత్తు ఫండ్స్, నెల్లూరు వారి పేరునకు చెల్లించి అన్ని పని రోజులలోను ఆఫీసు పనివేళలలో జిల్లా పరిషత్ ఆఫీసునుండి పొందవచ్చును. ప్రతి టెండరుతోపాటు ఈ క్రింది మొత్తములను "నెల్లూరు జిల్లా పరిషత్తు" నకు డిపాజిట్టు చేయవలెను.

వరుస నెం.	పని వివరము	టెండర్లు దాఖలు చేయునపుడు	టెండర్లు అంగీకరించినపుడు
1.	నెల్లూరు రైల్వే స్టేషన్‌నుండి జిల్లా పరిషత్తు గోడౌనుకు రవాణాకు ...	రు. 500/-	రు. 1,500/-
2.	జిల్లా పరిషత్తు గోడౌను నుండి జిల్లాలోని పంచాయితి సమితి హెడ్‌క్వార్టర్లకు రవాణాకు. ...	1,500/-	4,000/-

ప్రతి టెండరుతోపాటు ఈ క్రింది ఒరిజినల్ డాక్యుమెంట్లను జతపరచవలెను.

1. డిప్యూటీ తహసిల్‌దారు బాంకునకు తక్కువకాని అధికారినుంచి రు. 15,000 (పదునైదు వేల మాత్రము) లకు పాల్పొన్సి సర్టిఫికేటు.

2. సెక్రటరీ, జిల్లా పరిషత్తు వారిచే కోరబడినపుడు 6 గంటల నోటీసుతో రవాణా పనిని తన స్వంత బాధ్యతలపై చేయునట్లు వ్రాతమూలకమైన పత్రము.

3. టెండరుదారుని రవాణా బండ్లయొక్క కండిషను తెలుపు ఆర్.టి.ఒ. సర్టిఫికేటు.

అందుకొనబడిన టెండర్లను జిల్లా పరిషత్, సెక్రటరీ వారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని 31-7-1964 తేది సా॥ 5 గంటలకు తెరువబడును.

టెండర్లలో జయము పొందని టెండరుదారుల ధరావత్తు సొమ్మును దరఖాస్తు చేసిన యెడల తిరిగి యివ్వబడును.

ఈ క్రింది సంతకపుదారుడు ఏ టెండరునైనను ఎట్టి కారణములు చూపకయే నిరాకరించుటకు అధికారమును కలిగియున్నారు.

(సం) వి. సూర్యనారాయణ,
సెక్రటరీ. జిల్లా పరిషత్, నెల్లూరు.

నందాదేవి శిఖరాన్ని విజయవంతంగా జూన్ 20 న అధిరోహించిన వెంటనే శ్రీ నవాంగ్‌గొంబు భారత జాతీయ పతాకాన్ని అక్కడ ప్రతిష్ఠించారు. ఈ శిఖరం 25645 అ. ఎత్తున వున్నది.

శాసనసభా కమ్యూనిస్టుపార్టీ

హైదరాబాద్, జూలై 16: కమ్యూనిస్టు శాసనసభ్యులు ఇకమంచి శాసనసభా కాంగ్రెసు పక్షముగా వ్యవహరించాలని (ప్రదేశ్ కార్యవర్గము చేసిన నిర్ణయాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రప్రదేశ్ సమితి ఆమోదించింది.

సి. డి. యల్. ఎఫ్. లో 29 మంది కమ్యూనిస్టుసభ్యులు, మరొకరు వున్నందున ఈ అవసరం ఏర్పడినట్లు శ్రీ నై. వి. కృష్ణారావు (ప్రకటిస్తున్నారు.

అంతర్జాతీయ కాఫీ కౌన్సిల్ సమావేశం

బెంగుళూరు, జూలై 17: ఈనెల 27 వ తేదీన లండన్‌లో (ప్రారంభమయ్యే అంతర్జాతీయ కాఫీకౌన్సిల్ సమావేశానికి కాఫీబోర్డు అధ్యక్షుడు శ్రీ హెచ్. సీతారామరెడ్డి హాజరవుతారని నిన్న యిక్కడ అధికార రీత్యా (ప్రకటించబడినది. శ్రీ రెడ్డి 25 వ తేదీన యిక్కడినుండి బయలుదేరుతారనతెలుస్తున్నది.

కృష్ణవేణి- సి.నగర్, మద్రాసు-17

19-7-64 ఆదివారం ఉ॥10గం॥కు

'శాంతినివాసం'

(తెలుగు)

నాగేశ్వరరావు, దేవిక, రాజసులోచన

టెండరు నోటీసు

ఆదోని మునిసిపాలిటీ

12'-0" పొడవు, 3'-5" వెడల్పు, మరియు 1'-6" లోతును కలిగియుండి 6 గురు మనుష్యులు కూర్చుండుటకు సరిపోయే "రో బోటు"ను టెండర్లు మోటారును అమర్చుటకు ఏర్పాట్లతో సహా సరఫరా చేయుటకు సీలువేయబడిన టెండర్లు ఈ క్రింది సంతకపుదారునిచే 30-7-1964 తేదీ సా॥ 4-00గంటలవరకు తీసుకొనబడును.

టెండరు చేయగోరువారు రు. 50/లను ధరావత్తు సొమ్ముగా చెల్లించవలెను.

టెండరునోటీసు మరియు స్పెసిఫికేషనులు దరఖాస్తుచేసి పొందవచ్చును.

(సం) సి. మంజునాథ్,
కమిషనర్-ఇన్‌ఛార్జి, ఆదోని.

అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు

పై కంపెనీ సభ్యుల ఇరువది-యైదవ వార్షిక సర్వసభ్యసమావేశము "శ్రీ బాగ్" 14/15, లజ్ చర్చి రోడ్, మైలాపూరు, మద్రాసు-4 నందు తేది 26 ఆగస్టు 1964 సాయంత్రము 4-30 గంటలకు జరుపబడునని యిందువెంట నోటీసు యివ్వడమైనది.

సభ్యుల రిజిష్టరు మరియు కంపెనీ ట్రాన్స్‌ఫర్ పుస్తకములు, 13-8-1964 తేది నుండి 27-8-64 తేదీవరకు రెండు దినములు కలిసి, మూసియుంచబడును.

(బోర్డు ఉత్తర్వుతో)
ఫార్ ఆర్. ఎస్. బదర్స్,
ఎస్. రాధాకృష్ణ, పార్ట్నర్, మేనేజింగ్ ఏజెంట్స్,
మద్రాస్, 13-7-64

అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు

పై కంపెనీ సభ్యుల అసాధారణ సర్వసభ్య సమావేశము "శ్రీ బాగ్" 14/15, లజ్ చర్చి రోడ్, మైలాపూరు, మద్రాసు-4 నందు 26 ఆగస్టు 1964 తేది సాయంత్రము 4-45 గంటలకు గాని, లేక సాధారణ సర్వసభ్య సమావేశానంతరము గాని, సభ్యులకందరికి విడివిడిగా పంపబడిన నోటీసులందు వివరించి యున్న ప్రత్యేక, మరియు సాధారణ తీర్మానములను పరిగణించుటకై జరుపబడునని యిందువెంట నోటీసు యివ్వడమైనది.

(బోర్డు ఉత్తర్వుతో)
ఫార్ ఆర్. ఎస్. బదర్స్,
ఎస్. రాధాకృష్ణ, పార్ట్నర్, మేనేజింగ్ ఏజెంట్స్,
మద్రాస్, 13-7-64

వర్ధమాన దేశాల వ్యాపారం లోటు

నివారణ మార్గాలపై సూచన

న్యూఢిల్లీ, జూలై 13: జాతీయ అభివృద్ధి పథకాలలో పేర్కొన్న వ్యవసాయ లక్ష్యాలను సాధించకపోయినట్లయితే వర్ధమాన దేశాల వ్యాపారపులోటు మరింత పెరగగలదని (ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ పరిశీలనలుజరిపి తయారుచేసిన నివేదికలో పేర్కొన్నది.

1953-55 నుంచి 1959-61 లోగా వర్ధమానదేశాల వాణిజ్యపులోటు ఐదింతలు పెరిగిందని, అయితే దిగుమతులలో అనేక (ప్రత్యేక సదుపాయాలు కల్పించబడినందున వ్యాపారపు చెల్లింపులలో సమస్యలు ఉత్పన్నం కాలేదని నివేదిక వివరించేసింది. కొన్ని (ప్రత్యేకపు పీటులు కలిగింది (కన్వెషన్‌లుయిన్ని) విస్తరయాలు విస్తృతం చేసినట్లయితే వ్యాపారపులోటు చాలావరకు తగ్గిపోతుందని తెలియజేసింది. అయితే అహార సహాయ కార్యక్రమాలను విస్తృతం చెయ్యడంవల్ల ఆ సహాయం పొందే దేశాల వ్యవసాయాభివృద్ధి కుంటుపడదని, మామూలు వాణిజ్యంకూడా దెబ్బతినదని, మామూలు వాణిజ్యంకూడా దెబ్బతినదని విశద పరచవలసి వుంటుందని అహార వ్యవసాయ సంస్థ నివేదిక పేర్కొన్నది.

ఏదో నొక్కి చర్యవల్ల వ్యవసాయ ఎగుమతులనుంచి విదేశమారకద్రవ్యం ఆర్జన తగినంత పెరగదని, అనేక రంగాలలో అనేక చర్యలను, కార్యక్రమాలను సమన్వయ పరచడంవల్ల అభివృద్ధి చెందుతున్న దేశాల విదేశి ద్రవ్యార్జన పెరగగలదని సంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ బి. ఆర్. శేన్ నివేదిక ఉపోద్ఘాతంలో పేర్కొన్నారు.

ఈ దశాబ్దంలో వర్ధమానదేశాల వ్యాపారపులోటు క్రమగతిని పెరిగే (క్రమాదం వున్నదని నివేదిక పొచ్చరించింది.

ఈ దశాబ్దంలో ధరలు మారకపోతే (ప్రభుత్వ విధానాలలో (ప్రధానమైన మార్పులు లేకపోతే అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులు 1960-70 మధ్య నికరంగా 240 కోట్ల డాలర్లమేరకు పెరగగలదన్నది.

ఎగుమతుల వృద్ధికి క్రింది సూచనలు చేసింది.

(1) పోటీలేని సరకుల వ్యాపారంలో అవరోధాలు తొలగించాలి.

(2) పోటీవున్న పదార్థాలలో, ముఖ్యంగా చక్కెర దిగుమతి మరింత స్వేచ్ఛగా జరగాలి.

(3) కొన్ని ఉష్ణదేశ ఎగుమతి సంటల ధరలను 1959-61 (ప్రమాణంనుంచి పెంచాలి.

(4) వర్ధమానదేశాలలోని ప్రాసెసింగ్ పరిశ్రమలను విస్తృతపరచాలి. ఇందుకు, అభివృద్ధిచెందిన దేశాలలో వాణిజ్యపు ఆంక్షలను తగ్గించాలి. వర్ధమానదేశాలు (ప్రాంతీయపు ఏర్పాట్లు చేసుకోవాలి.

(5) కేంద్రం అధ్వర్యాన అభివృద్ధిపథకాలు అనుసరించే దేశాలనుంచి దిగుమతులు వృద్ధిపరచుకోవాలి.

ముందున్న కార్యభారం చాలాక్లిష్టమైనదని వర్ధమానదేశాలమధ్య, అభ్యుదయ దేశాల మధ్య, వాటిలోనాటికి ఈసందర్భంలో అనేక విషయాలలో సహేతుకపాకారాలు అవసరమని తెలియజేసింది.

వ్యవసాయేతర రంగంలోకూడా అభివృద్ధికి ఆస్కారం వున్నందున వర్ధమానదేశాల మొత్తం ఎగుమతుల ఆదాయంలో ఏడాదికీ నూటికి దాదాపు ఐదువంతులు పెరగవచ్చునన్నది. వాణిజ్యపు నిర్బంధాలను తొలగించవలసిన ఆవశ్యకతను వివరించింది.

1960 లో అమలులోఉన్న అన్ని వాణిజ్య సుంకాలు, పన్నులు రద్దు అయినట్లయితే కాఫీ, కోకో, టీ, అరటిపళ్ళ దిగుమతి 1970 18 కోట్ల డాలర్లు హెచ్చవచ్చునన్నది. 1950 ఆనలు డిమాండులో మాటికి దాదాపు 4½ వంతులు పెరగవచ్చునన్నది.

వర్ధమానదేశాలే పరస్పరం వాణిజ్యం వృద్ధిపరచి వ్యాపారపులోటు తగ్గించుకోవచ్చునన్నది.

వ్యవసాయోత్పత్తుల ధరలుగురించి ప్రస్తావించి (ప్రపంచధరలను యథాస్థాయిలో వుంచాలంటే లేదా పెంచాలంటే ఎగుమతికోటాలు బట్టి ఉత్పత్తిని క్రమబద్ధం చెయ్యవలసునని, దిగుమతి గుకొనేదేశాల సహకారంతో ఈ కార్యక్రమం కొనసాగించవలసునని అన్నది. కాఫీ విషయంలో సంపదల విషయంలోను ఈ పద్ధతి అమలులో వున్నదన్నారు. అంతర్జాతీయ నిధి ఏర్పాటు చెయ్యడంపై కూడా సూచనలు చేసింది.

శ్రీ మామిడిపూడి ఆనందం

శ్రీ మామిడిపూడి ఆనందం (ప్రొఫెసర్ మామిడిపూడి వెంకటరంగయ్యగారి కుమారుడు. అర్థశాస్త్రంలో (ప్రథమశ్రేణి పట్టభద్రులు అయిన. చార్టర్డు అకౌంటెంట్‌గా ఆయా టు అవుటుకుగాను మద్రాస్‌లోని సైఖర్ అండ్ రావ్ చార్టర్డు అకౌంటెంట్ల దగ్గర పనిచేసి 1944 లో హైదరాబాద్‌లో స్వతంత్రముగా (ప్రాక్టీసు (ప్రారంభించారు. అనతికాలంలోనే తెలంగాణాలో (ప్రఖ్యాత ఆడిటరుగా పేరు సంపాదించారు. నృత్య సంగీత నాటకములయందు అభిరుచి మెండు వారికి. ఆంధ్రప్రదేశ్ నాట్యసమితి (ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. కొంతకాలంపాటు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీకి జాయంటు కార్యదర్శిగా వున్నారు. సైబ్రాన్సిక కార్యక్రమాల సంఘం కన్వీనరుగానూ, రవీంద్రభారతి మేనేజింగ్ కమిటీ సభ్యులుగానూ వున్నారు.

తెలంగాణా పట్టభద్రుల నియోజకవర్గము నుండి 1958 లోను 1960 లో మేనేజ్ సభ్యులుగా ఎన్నికైనారు. అనేక సంఘాలలో ముఖ్యంగా పబ్లిక్ అకౌంట్సు సంఘం, అనుబంధ శాసనసంఘములలో పనిచేశారు. ఒక సంవత్సరము పబ్లిక్ అకౌంట్సు సంఘం అధ్యక్షులుగా పనిచేశారు.

పస్తుతము శాసనసభా కాంగ్రెసు పక్ష కార్యదర్శిగా వుంటున్నారు. (ప్రదేశ్‌కాంగ్రెసు కార్యవర్గ సభ్యులుగా కూడా నామినేటు చేయబడ్డారు.

శ్రీ పి. వి. జి. రాజు ఆరోగ్యం

హైదరాబాద్, జూలై 16: వంటిఘర్ వైద్యశాలలో చికిత్సపొందుతున్న విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఆరోగ్యము విషయమై ఆందోళనచెందవలసిన అవసరంలేదని నిన్న శాసనసభలో సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తెలియజేశారు.

వైద్యసంస్థ డైరెక్టరునుండి అందిన సమాచారముద్వారా శ్రీ రాజు కొంత స్పృహలో వున్నట్లు తెలిసింది. మిగతా ఆరోగ్యము చాలా బాగున్నది. ఆందోళనకు అవసరము ఏమీలేదు. శ్రీ రాజు నోరు, కళ్లు తెరవగలుగుతున్నారు. ఆహారము రుచి తెలుసుకోగలుగుతున్నారు. ఆడిగితే చేయి ఎత్తగలుగుతున్నారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, జూలై 16: స్వామి చిన్మయానంద ఇవాళ ఉదయం రాజభవన్‌లో గవర్నరును, శ్రీమతి పద్మమ్మతానుపిళ్లేను కలుసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ XI పై మఫత్‌లాల్ గెలుపు

మదరాస్ ఫుట్‌బాల్ టూర్నమెంట్

మదరాసు, జూలై 17: నిన్న సాయంత్రం నెహ్రూ స్టేడియంవద్ద జరిగిన మదరాస్ ఫుట్‌బాల్ అసోసియేషన్ షీల్డ్ టూర్నమెంట్ సెమీఫైనల్ తొలివరుసలో మఫత్‌లాల్ మిల్స్ (బొంబాయి) 1-0 గోలుతో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ XI ను ఓడించింది.

క్రీడారంగం

రు 10 లక్షల వ్యయంతో గుంటూరులో స్టేడియం

ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

గుంటూరు, జూలై 17: గుంటూరు పౌరులమేరలో అసహ్యకరంగాను, దుర్గంధ భూయిష్ఠంగాను ఉంటూ పట్నానికి అపఖ్యాతి కలిగిస్తున్న ఎరచెరువు ప్రాంతం, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న ఉదయం ఆధునికమైన స్టేడియం-క్రీడాంగణం-నిర్మాణానికి శంకుస్థాపన చేయటంతో గుంటూరు నగరానికే శోభస్కరంగా తయారు కానున్నది.

ఈ స్టేడియం నిర్మాణానికి రు 10 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడ్డది. ఒక ఏకరపడప్ప చెరువు యిదివరకే మెరక చేయబడి ఆర్. టి. సి. రోడ్డురవాణా కార్పొరేషన్-డిపోగా మారిపోయింది. రెండవకాన చెరువును క్రీడాంగణంగా రూపొందిస్తున్నారు. ఇం మధ్యభాగంలోవున్న చెరువువద్ద పార్కు, ఈతకొలను, పాఠశాల మొదలైన నిర్మాణాలు లేవు. ఈ నిర్మాణాలకు (ప్రజలవద్దనుండి సుమారు రు 150 వేలదాకా యిదివరకే వసూలు చేయటం జరిగింది. స్టేడియం నిర్మాణానికి కావలసిన మొత్తాన్ని గురించేందుకు త్వరలో ఒక రాఫిల్-లాటరీ-నిర్వహిస్తారు.

ఈ శంకుస్థాపనోత్సవ సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ స్టేడియం దేశం మొత్తంమీద చెప్పుకొనదగినదిగా ఏయారైందన్నారు. ఇలాంటి స్టేడియము, సాంస్కృతిక కార్యక్రమాలకు విలయంగా ఉన్న సింధ్రభారత, లాంటిసంస్థలు యువకులలో ఎత్తైనాన్ని, ఉత్సాహపను రేకెత్తించగలవని ముఖ్యమంత్రి చెప్పారు.

ఇలాంటి నిర్మాణాలకు ధనాన్ని వెచ్చించటంవల్ల లాభాలేకుండా నగరంయొక్క క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు వృద్ధిచెందగలవన్నారు. ఇలాంటి స్టేడియంయు, (ప్రముఖులైన విదేశీ అతిథులనుగూడా ఆకర్షించగలవని చెప్పారు. స్టేడియం అవరణను అక్టోబర్‌లో జరుగనున్న అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశాలను నిర్వహించేటానికి ఉపయోగించవచ్చునని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి మాటాడారు.

పురపాలకసంఘం అధ్యక్షుడుశాసన సభ్యుడు అయిన శ్రీ చేబ్రోలు హనుమయ్య (ప్రసంగిస్తూ స్టేడియం నిర్మాణానికి ఉదారంగా విరాళాలు యివ్వగలమని హామీ యిచ్చారు.

స్టేడియం సంఘం అధ్యక్షులు జిల్లా కలెక్టరు అయిన శ్రీ వి. శ్రీనివాసాచారి మంత్రికి స్వాగతోపన్యాసం సమర్పించి లాటరీ నిర్వహణకు అనుమతించవలసినదిగా కోరారు.

స్టేడియం సంఘం కార్యదర్శి మునిసిపల్ మేనేజరు అయిన బషీర్ అహ్మద్ కార్యదర్శి నివేదిక సమర్పిస్తూ స్టేడియం నిర్మాణానికి (ప్రభుత్వం 20 ఎకరాల స్థలాన్ని మునిసిపాలిటీ మంజూరు చేసిందనీ 15 వేలమంది (ప్రేక్షకులు సులభ నడుపాయముండే యీ స్టేడియంలో అంతర క్రీడలకుగూడా నడుపాలున్నాయనీ తెలియజేశారు.

శ్రీ వై. కె. నన్. (ప్రకాశరావు వందన సమర్పణ గావించారు.

టోక్యో ఒలింపిక్స్‌కు (ప్రత్యేక ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూలై 17: ఈ సంవత్సరం ఆఖరులో టోక్యోలో జరుగనున్న ఒలింపిక్ పోటీల సందర్భంలో 'ఓవర్సీస్ కమ్యూనికేషన్స్' విభాగం (ప్రత్యేకఏర్పాట్లు చేసింది.

ఒలింపిక్ క్రీడల సమయంలో టోక్యో, ఢిల్లీలమధ్య పరస్పర వార్తా సరఫరాయాలు ఏర్పాటు చేయబడతాయి.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జూలై 17: (శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

11. తెల్ల జొన్నలు	63/65
12. చాస్తి జొన్నలు	52/56
13. పచ్చ జొన్నలు	52/55
14. పసుపు	140/150
15. కందులు	85/88
16. ఎర్రకందులు	80/83
17. పెసలు	74/87
18. మినుములు	62/66
19. అలసంకలు	
20. శనగలు	68/69
21. ఉలవలు	44/45
22. బియ్యము	75/100
23. బిర్రి	145/190
24. చింతపండు	75/103
25. ఉల్లిగడ్డ	22/26.62
26. గోధుమలు	95/105
27. ఎర్రగోధుమలు	
28. మక్క గోధుమలు	
29. కుసుమలు	69/70
30. నువ్వులు	140/150
31. ఇలాతి పలుకు చిన్నవి	107/114
32. ఇలాతి పప్పు పెద్దది	137.00
33. ఆముదాలు	72/73
34. వత్తి గింజలు	40/45
35. మానె	25.25
36. పెద్ద కందిపప్పు	119/125
37. చిన్న కందిపప్పు	113/116
38. పెసరపప్పు	86/89
39. శనగపప్పు	115/120
40. సీస శనగపప్పు	76/82
41. మినుపప్పు	97/98
42. అలస పప్పు	
43. ధనియాలు	205/215
44. ఇలాతికాయ	

వెండి మార్కెట్

హైదరాబాద్, జూలై 17: నుమ్మదాల రాములుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 42080.

1. వెండి 1 కిలోగ్రాము	రు. 245-00
2. వెండి 10 గ్రాములు	రు. 2-50

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జూలై 17:

వెండి కిలోగ్రాం	రు. 255.00
వెండి చిల్లరధర (10 గ్రాములు)	రు. 2.60

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి.

రు. 247

వేరుశెనగ పిండి

(72 కిలోగ్రాముల బస్తా) రు. 34.50

ఆముదం

(100 కిలో గ్రాం)

తిరుపత్తూరు రు. 158.00

వేరుశనగకాయలు

80 కిలోగ్రాం

బోల్డు	
సుఫీరియర్	
కోడై పల్లాటి	రు. 103

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

క్వీలన్ యం. యస్.	రు. 49.00
ఆంప్	రు. 48.00
రాజా	రు. 48.00

న్యూయార్క్ పత్తిమార్కెట్

న్యూయార్కు, జూలై 16: అక్టోబరు నాటికి ధరలు నేడు ఇలా వున్నవి:

(ప్రారంభం ధర	31.28
ముగింపు ధర	31.23

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం, జూలై 19

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు.)

ఉ॥ 6-30 సుప్రభాతం. 6-45 (విజయవాడనుండి రిలే) 7-15 సంకీర్తనం 7-30 అమరవాణి 7-45 శైలజా మహాబలేశ్వర్‌కర్: భయాల్ 8-15 లలిత సంగీతం: ఎస్. సి. వి. జగన్నాథాచార్యులు 8-30 శైలజా మహాబలేశ్వర్‌కర్: భయాల్ 8-45 పిల్లలకు పాటలు 9-00 బచ్చాంకేయే.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 2-00 ప్రాదేశిక సుగమసంగీత్ 2-20 బాలవినోదం 3-00 శ్రీ వెంకటేశ్వర కల్యాణం: సంగీత నాటిక.

సా॥ 6-00 స్థానికప్రకటనలు 6-20 నగరవాణి 7-15 ఘజల్, భజన్ 7-30 వికలాంగులకు ఉద్యోగాలు: రూపకం 7-45 చిత్రసీమ 8-30 శైలజా మహాబలేశ్వర్‌కర్: భయాల్ 8-45 (పసంగము (ఉర్దూ) 9-30 బి పరె 10-35 (

మంత్రివాలద్వారా భారత్-పాక్ సమస్యల పరిష్కారం

అయూబ్ ఆకాంక్ష: ఐర్లాండ్‌కు ధన్యవాదం చెప్పడానికి డబ్లిన్ యాత్ర

డబ్లిన్, జూలై 17: భారత దేశంతో తమ తగాదాలు 'సముచితమైన' తీరున పరిష్కారం కావాలని తాము కోరుతున్నట్లు పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ నిన్న నిక్కడ అన్నారు.

'సముచితం' అంటే మీ ఉద్దేశం ఏమిటని అడుగగా, సంప్రతింపులద్వారా పరిష్కారమే తాముకోరేదని ఆయన వివరించారు.

మార్షల్ ఆయూబ్‌ఖాన్ నిన్న ఉదయం ఇక్కడికి వచ్చారు. కాశ్మీర్‌విషయంలో పూర్వం జరిగిన తీర్మానాలను సమర్థిస్తూ 1962 లో భద్రతామండలిలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించినందుకు ఐర్లాండు ప్రభుత్వానికీ, ప్రజలకూ తమ ధన్యవాదాలు స్వయంగా తెలియజేయటానికే వచ్చినట్లు ఆయన చెప్పారు.

కాశ్మీర్ స్వతంత్రంగా ఉండాలనే సూచనపై ఏ ఉద్దేశం ఏమిటని అడుగగా, కాశ్మీర్ స్వతంత్రంగా మనజాలదని అధ్యక్షుడు ఆయూబ్ అన్నారు: స్వతంత్రం అయితే కాశ్మీర్ శుంఠంత్రాలకు తావలమై పోతుందని కూడా అన్నారు.

భారత ప్రధానిని కలుసుకోవాలనే కాంక్ష

ఉభయదేశాలూ నాశనంకాకుండా ఉండరంటే విభేదాలను చర్చించుకునేందుకు మనం ఉభయులం కలుసుకోవటం అవసరం అని ఆయూబ్‌ఖాన్ భారతప్రధాని లాల్‌బహదూర్‌కు వ్రాసినట్లు నిన్న కరాచీలో వెల్లడించబడింది.

శ్రీ లాల్‌బహదూర్‌ను కలుసుకోవటానికి ఆయూబ్‌ఖాన్ ఇప్పటంత ఉత్సాహం చూపటం రేపని నెలుకడిన కొన్నివార్తలను పురస్కరించుకొని పాక్‌ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది.

శ్రీ లాల్‌బహదూర్ ఆయూబ్‌ఖాన్‌కు అందకీయటానికి శ్రీ టి. టి. కృష్ణమాచారిద్వారా లండన్ పంపిన జాబుకు వ్రాసిన జవాబులో ఈ విషయం తెలియజేశారట. ఆయూబ్‌ఖాన్ ఉత్తరంలో ఇంకా ఇట్లా ఉన్నదట: కాలాన్ని గురించి మనం ముందుకుపోవాలి. వెనుటి విషయాలు మన సంబంధాలను వెడగొట్టే అవకాశం వుండరుదు. మన విభేదాలను పరిష్కరించుకొనే సాధన విధానాల అన్వేషణకు మీరు చేసే ప్రయత్నాన్ని పాకిస్తాన్ హర్షిస్తుంది.

ఈ ఉత్తరంలో ఆయూబ్‌ఖాన్ శ్రీ లాల్ బహదూర్ నాయకత్వాన్ని పొగిడారటకూడాను.

తూ. పాకిస్తాన్‌నుంచి కాందిశీక ప్రవాహం

15 రోజులుగా తిరిగి అధికం

న్యూఢిల్లీ, జూలై 16: తిరిగి 15 రోజులుగా తూర్పు పాకిస్తాన్‌నుంచి కాందిశీకులవలసి అధికంఅయినట్లు తెలియవస్తున్నది:

పాకిస్తాన్‌మాత్రం తూర్పు పాకిస్తాన్‌లో పరిస్థితులు శాంతంగా వున్నాయనటున్నదే గాని, ఇందుమూలంగా అమాట నిజంకాదని చెబుతున్నది.

గతమాసంలో రోజుకు సగటున 3 వేల మంది చొప్పున శరణార్థులు భారత్‌లో ప్రవేశించారు కాని జరిగిన 15 రోజులుగా రోజుకు 3500 మంది చొప్పున వలసవస్తున్నారు.

ఇంతవరకు తూర్పు పాకిస్తాన్‌నుంచి భారత్‌లో ప్రవేశించిన కాందిశీకుల సంఖ్య 553489 గా వుంది.

ప్రధానమంత్రితో డా॥ హుస్సేన్ చర్చలు

న్యూఢిల్లీ, జూలై 16: ఉపరాష్ట్రపతి డా. జకీర్ హుస్సేన్ నేడు ప్రధానమంత్రి శ్రీ శాస్త్రిని కలుసుకొని ఆయనతో ఒకంటపాటు మంతనాలు జరిపారు.

ఆల్జీరియా, మొరాకో, టునీషియాలో ఈ పర్యటన విశేషాలనుగురించి ఈ సందర్భంలో ఉపరాష్ట్రపతి ప్రధాన మంత్రికి తెలియజేసినట్లు తెలుస్తున్నది.

విద్యామంత్రి శ్రీ చాగ్లాగూడా నేటి ఉదయం ప్రధానమంత్రిని కలుసుకున్నారు.

దేశీయాంగమంత్రి శ్రీ నందాగూడా ప్రధానిని ఇటీవల కలుసుకున్నారు.

విలియం మిల్లర్

కాన్‌ఫ్రాన్సిస్కో, జూలై 17: రిపబ్లికన్ పార్టీ అధ్యక్షపదానికి అభ్యర్థిగా శ్రీ విలియం ఇ మిల్లర్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్

వైద్యంకోసం విదేశీయాత్ర: పచ్చేనెలలో

రావల్పిండి, జూలై 16: ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ వైద్యంకోసం వచ్చేనెలలో విదేశాలకు పోనున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం ఆయనకు పాస్‌పోర్టు గూడా ఇచ్చింది ని, ఇప్పుడు అయిన విదేశీప్రయాణం కోసం ప్రయత్నిస్తున్నారని కొన్నిపత్రికలు వ్రాశాయి.

బాండుంగ్ పద్ధతి ఆఫ్రేషియా సభ

అల్జీరియాలో జరపాలని సిఫార్సు

కైరో, జూలై 16: బాండుంగ్ పద్ధతి ఆఫ్రేషియా మహాసభను అల్జీరియాలో జరపాలని అఫ్రికా ఐకమత్య వ్యవస్థ ఏడే శాంగమంత్రులు సిఫార్సు చేశారు.

అల్జీరియా ఆహ్వానం ప్రాతిపదికపై ఈ నిర్ణయం జరిగింది.

1965 మార్చిలో ఈ మహాసభ జరుగుతుంది.

స్వర్ణనియంత్రణ ఫలితంగా అమ్మకంపన్నులో తరుగు

పరిహారంపై కేంద్రంతో ఉత్తరప్రత్యుత్తరాలు

హైదరాబాద్, జూలై 16: రవిన్యాయమంత్రి శ్రీ భూకళ రామచంద్రారెడ్డి నేడు శాసనసభలో స్వర్ణనియంత్రణ ఉత్తర్వుల ఫలితముగా బులియన్‌వర్తకులనుండి విక్రయం పన్ను ఆదాయం తగ్గినట్లు శ్రీ ఎ. సర్వేశ్వరరావుకు చెప్పారు. గ్రాంటు రూపంలో ఈ లోటును భర్తీచేసే విషయం భారత ప్రభుత్వంలో ఉత్తరప్రత్యుత్తరాల్లో ఉన్నట్లు ఆయన తెలియజేశారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానముగా 1963 ఏప్రిల్ 1 నుండి 1963 డిసెంబరు 31 వరకు ప్రభుత్వానికి నష్టం రు. మూడు లక్షలవరకు ఉండవచ్చని అంచనా వేసినట్లు, ఆ ఉత్తర్వును ఉపసంహరించాలో, ఉంచాలో నిర్ణయించవలసింది కేంద్ర ప్రభుత్వమేనని మంత్రి తెలియజేశారు.

జిల్లాల పునర్విభజన

గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లోని ప్రాంతాలలో కొత్త జిల్లాను ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రభుత్వముముందు లేదని మంత్రి చెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానముగా వాల్తేరు ప్రధానికా కాలంలో అన్ని జిల్లాల పునర్నిర్మాణము జరుగవచ్చని, అ సమయంలో నే తాలూకాలను రద్దు చేసి న్యాయాలు ఏర్పాటు చేసే ప్రతిపాదన రాబట్టునని రెవిన్యూమంత్రి తెలియజేశారు.

గుంటూరు జిల్లాలాంటి పెద్ద జిల్లాల పునర్నిర్మాణమునకు వెంటనే ఎందుకుపూనుకోకూడదని అడుగగా జిల్లా పునర్నిర్మాణము అనేక చిక్కులతో అధిక ఖర్చుతో కూడిన వ్యవహారమని ఉండవలసిన వాల్తేరు ప్రధానిక వరకు ఆగవలసి ఉంటుందని మంత్రి అన్నారు.

కర్నూలులో క్లబ్‌లు

శ్రీ టి.కె.ఎల్. శర్మ ప్రశ్నకు సమాధానమిస్తూ కర్నూలు పట్టణములో ఆరు రిజిస్టర్డు క్లబ్‌లు ఉన్నాయని రిజిస్టరు కాని క్లబ్ ఒకటి కూడా లేదని హోం మంత్రి శ్రీ మీర్ అహమ్మదలీఖాన్ చెప్పారు.

పట్టణంలో జూదము వృద్ధి అవుటకు ఈ క్లబ్‌లు తోడ్పడుతున్నయా అని అడుగగా 'లేదని' హోంమంత్రి అన్నారు. క్లబ్బుల్లో సంఘ విద్రోహ చర్యలను నిరోధించుటకు పోలీసులు ఆకస్మాత్ దాడులు సాగిస్తూ ఉంటారని మంత్రి చెప్పారు.

మిగులు పొగాకు విక్రయ అవకాశాల పరిశీలన

తూర్పుఐరోపా దేశాలకు వాణిజ్య ప్రతినిధివర్గం

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జూలై 17: మిగులు పొగాకును విక్రయించేందుకుగల అవకాశాలను పరిశీలించేందుకు, కొత్త మార్కెట్‌ను అన్వేషించేందుకై యుగోస్లావియా, జకస్లవేకియా, పోలెండ్, హంగరీ, రష్యా, తూర్పుజర్మనీ, తదితర తూర్పు ఐరోపాదేశాలలో పర్యటించే నిమిత్తము ఒక 'వాణిజ్య ప్రతినిధివర్గం' నేడు ఢిల్లీనుండి బయలుదేరి వెళ్లుతున్నది.

త్వరలో ఘరోక ప్రతినిధివర్గము ఆఫ్రికా దేశాలకు వెళ్లుతుందనికూడా తెలుస్తున్నది.

నేడు బయలుదేరి వెళ్లుతున్న ప్రతినిధి వర్గములో వాణిజ్యమంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ హమీద్, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ డివిజనల్ మేనేజరు, గుంటూరు నుండి వాణిజ్య ప్రతినిధి శ్రీ కె. రామకృష్ణమూర్తి, గుంటూరు పొగాకు మహాసభ ప్రతినిధి శ్రీ బాచిన సుబ్బారావుగార్లు వున్నారు.

శాస్త్రితో బక్షీ మంతనాలు

న్యూఢిల్లీ, జూలై 16: కాశ్మీర్ జాతీయ మహాసభ అధ్యక్షుడు బక్షీగులాం మొహమ్మద్ నేడు ప్రధాని శ్రీ శాస్త్రిని కలుసుకున్నారు. ఈ సందర్భంలో ఆయన ప్రధానమంత్రితో రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితిని గురించి, అబ్దుల్లా-ఫరూక్ వర్గాల తగాదాను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది. ఈ చర్చలలో కాశ్మీర్ వ్యవహారాల కార్యదర్శి శ్రీ శంకర్ ప్రసాద్‌గూడా పాల్గొన్నారు.

తెనాలిసభలో మావో పటం: సంబూద్రి కుంజి సమర్థన

తెనాలి, జూలై 16: తెనాలిలో జరిగిన అతివాద కిమ్యూనిస్టు మహాసభలో మావో చిత్రపటం ప్రదర్శించడం ప్రతినిధుల సైనా అనుకూల రాజకీయ వైఖరిని చాటుతోందన్న ఆరోపణ అసందర్భమైనదని శ్రీ ఇ. ఎం. ఎస్. సంబూద్రిపాద్ నేడు చెప్పారు.

చాలామంది ప్రతినిధులు సిద్ధాంత సమస్యలపై చైనా దృక్పథాన్ని తీవ్రంగా నిరసించారని తెలిపారు. మన సరిహద్దులో చైనాచేసిన పనిని ఒక్కరుకూడా అమోదించలేదన్నారు. ఆ లెక్కన్నట్లే "మితవాద కమ్యూనిస్టులన బడేవారి ఇండ్లలోను, కార్యాలయాలలోను, కూడా స్టాలిన్, మావోసేటుంగ్ అయ కుటుంబాయా చిత్రాలు ఇంకా వున్నాయని చెప్పారు.

అతివాదుల ధోరణి, కార్యక్రమం పార్టీని తిరిగి 1948 దుందుడుకు విధానానికి పోరాటాలకు కారణమవుతాయని మితవాదులు హెచ్చరించడం ప్రస్తావించగా "అది చాలా నిచమయిన నిందారోపణ" అని ఆసలు ఉభయ వర్గాలకు మధ్యవచ్చిన భేదాభిప్రాయాలు పోరాట పద్ధతులు గురించికాదని కాంగ్రెసు పట్ల ఆ ప్రభుత్వంపట్ల అనుసరించదగు విధానం గురించేనని వివరించారు. వచ్చేకేరళ ఎన్నికలలో అతివాదులు-మితవాదులు ఇతర ప్రజాస్వామికనాయకులు కలవాలని లాము కోరుతుండగా అతివాదులు ఓటమిపాలని కాంగ్రెసు గెలిచినా ఫరవాలేదనే ధోరణిలో మితవాదులున్నారని వివర్మించారు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియటు సభ్యుడు శ్రీ రాజబహదూర్‌గౌడ్ హైద్రాబాదులో విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ రాష్ట్రంలోని కమ్యూనిస్టులలో 80 శాతం అతివాదులకే అనుకూలమన్న వాదనను ఖండించారు. "బహుశః అలా అనుకొంటే కనీసం 60 శాతం అయినా వారి వెంటవుండి పుంటారని ప్రజలు నమ్మకమున్న ఆశ వారికి వున్నదేమో!" అని చెప్పారు. నిజానికి అఖిలభారత స్థాయిలో 65 శాతం సభ్యులు తమకు అనుకూలమని రాష్ట్రంలో కూడా ఇంచుమించు ఇలాగే వుంటుందని తెలిపారు.

పార్టీ రాష్ట్రశాఖ నాలుగురోజుల సమావేశం రేపటితో ముగియనున్న సందర్భంలో ఈ గోష్ఠి జరిగింది. సమావేశంలో 98 మంది పాల్గొంటున్నారు.

మొదటిరోజు అనగా 14 న శ్రీ నెహ్రూ, జయసూర్య, బాలిగా, మారిస్‌థోరెజ్‌ల స్మృతి సంతాప వెల్లడించబడింది. శ్రీ నెహ్రూ గురించిన తీర్మానంలో ఆయన స్వాతంత్ర్య పోరాటంలో అగ్రశ్రేణికి చెందిన నాయకులలో ఒకరని, స్వతంత్రభారత నిర్మాత అని, పేర్కొన్నారు. విదేశవిధానం నిర్ణయించడంలోను ప్రపంచశాంతి పురోభివృద్ధి గురించి పాటుపడ్డంలోను ఆయన గావించిన కృషిని శాంతి ప్రజాస్వామ్యం - సోషలిజంలను కాంక్షించేవారెన్నడూ మరువజేరని స్పష్టం చేయబడింది.

దక్షిణ రొడీషియా ప్రధాని ప్రకటన

సాల్‌స్బరి, జూలై 16: దక్షిణ రొడీషియా భవిష్యత్తునుగూర్చి తిరిగి రాజ్యాంగ సమాలోచనలు జరగాలన్న కామన్‌వెల్త్ ప్రధానుల సూచనను పాటించే ఉద్దేశం లేదని దక్షిణ రొడీషియా ప్రధాని శ్రీ ఇయన్ స్మిత్ నేడు ప్రకటించారు.

పంచాయతీ, పరిషత్‌ల చతుర్థ మహాసభ

బెంగుళూరు, జూలై 17: అఖిల భారత పంచాయతీ, పరిషత్‌ల చతుర్థ మహాసభ ఇక్కడ శని, ఆదివారాలలో జరుగుతుంది. 1500 మంది ప్రతినిధులు హాజరయ్యే యీ మహాసభను గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్‌మెహతా ప్రారంభిస్తారు. మహాసభకు శ్రీ జయప్రకాశ్‌నారాయన్ అధ్యక్షత వహిస్తారు. కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే, శ్రీదేవన్నారాయన్, శ్రీ పట్నాయక్‌గార్లు యీ మహాసభలో పాల్గొంటారు (స్వ.వి.)

సందాతో బాల్స్ గోష్ఠి

న్యూఢిల్లీ, జూలై 16: అమెరికా రాయబారి శ్రీ బవల్స్ నేడు దేశీయాంగమంత్రి శ్రీ నందాను కలుసుకొని మాట్లాడారు.

పండిత
డి. గోపాలాచార్యులవారి
ఔషధామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేటు) లిమిటెడ్
మదరాసు-17

సిండికేట్ బ్యాంక్ లిమిటెడ్

ప్రకటన

ఈ క్రింద తెల్పబడిన బాకీదార్లు 13-8-64 తేదీనగాని, అంతకు లోగాగాని వచ్చి వారికి యివ్వబడిన బుణములో కనీసము 50% సొమ్మును అనాటికి ఆరు వర్తీతోనో చెల్లించి బుణమును తిరిగి ప్రారంభింపబడ జేసుకొని పక్షమున వారిచే తాట్టు పెట్టబడిన నగలు 1964 ఆగస్టు 15 వ తేదీ శనివారం మధ్యాహ్నం 1 గం॥కు వేలము వేయబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది. వేలమును పాక్షికముగానగాని లేదా పూర్తిగానగాని వాయిదా వేయుటకు బ్యాంకు హక్కును కలిగియున్నది.

అప్పు నెం. మరియు తేది	బాకీదారు పేరు మరియు చిరునామా	బాకీపడిన మొత్తం సొమ్ము
		రు.
2068/61 5-9-1961	ఎర్రప్ప S/o తిమ్మారెడ్డి, వ్యవసాయదారుడు, యేలూరు పోస్టు.	110/-
2203/61 18-9-1961	ఎమ్. శ్రీరాములు S/o ఎమ్. మాధవరావు, కళ్ళర్కు, ఉర్లా పరిసర్తు, అనంతపూరు.	200/-
2420/61 9-10-1961	లక్ష్మీరెడ్డి S/o ఓబిరెడ్డి, కంట్రాక్టరు, అనంతపూరు, ఎస్. టి.	300/-
2646/61 2-11-1961	వెంకటరెడ్డి S/o పోలప్ప, వ్యవసాయదారుడు, వల్లూరు, తిరువిణి పోస్టు.	605/-
2833/61 24-11-1961	కె. నారాయణరెడ్డి S/o కంబిరెడ్డి, వ్యవసాయదారుడు, గుమ్మెంపల్లి, లక్కిమిల.	320/-
2894/61 2-12-1961	కె. వెంకటరమణప్ప S/o వెంకటప్ప, పి. ఎ. వెం. 1127, వెం. 1 స్టేషన్, అనంతపూరు.	70/-
2955/61 9-12-1961	పి. వెంకటప్ప S/o నల్లప్ప, వ్యవసాయదారుడు, పామన్‌పల్లి, ముత్తలపోస్టు.	9/-
15/62 3-1-1962	ఎమ్. కొండయ్యశెట్టి S/o నారాయణప్ప, కంట్రాక్టర్, గాంధీనగర్, అనంతపూరు.	1455/-
16/62 3-1-1962	పి. సత్యమూర్తి S/o అళ్ళప్ప, వ్యవసాయదారుడు, సింగనమల్లి పోస్టు.	630/-
27/62 3-1-1962	పి. సత్యనారాయణరావు S/o పి. రంగారావు, కళ్ళర్కు, డివిజనల్ ఆఫీసు, దక్షిణ రైల్వే, సంగంజల్.	1500/-
62/62 9-1-1962	పి. పుల్లప్ప S/o దుగ్గప్ప, ఫ్యూన్, మునిసిపల్ ఆఫీసు, అనంతపూరు.	120/-
173/62 22-1-1962	ఎ. సత్యనారాయణరెడ్డి S/o చిదంబర రెడ్డి, వ్యవసాయదారుడు, చిన్నపిల్లి రేవు పోస్టు.	220/-
175/62 22-1-1962	ఆర్. కృష్ణమూర్తి, S/o శ్రీనివాసాచార్యులు, క్లర్కు, ఆర్. టి. సి. ఆఫీసు, అనంతపూరు.	260/-
180/62 23-1-1962	పి. నారాయణరెడ్డి S/o ఏకాశిరెడ్డి, వ్యవసాయదారుడు, గూటీ.	160/-
196/62 25-1-1962	బి. రఘునాథరెడ్డి S/o బి. ఓబుళరెడ్డి, ఎగ్రికల్చరల్ ఆఫీసు, న్యూ టౌన్, అనంతపూరు.	260/-
223/62 31-1-1962	ఎమ్. చిన్నప్ప, S/o వెంకటరామప్ప, వ్యవసాయదారుడు, మాల్యవంతం పోస్టు, ధర్మవరం తాలూకా.	385/-
230/62 31-1-1962	ఎమ్. నారాయణప్ప S/o చిన్నపక్కిరప్ప, బుక్కరాయసముద్రం పోస్టు.	350/-

12/116, పోస్టు ఆఫీసు వీధి, అనంతపూరు-1.

(సం) జి. యస్. స్వామి,
మేనేజర్, అనంతపూరు బ్రాంచి.

"ఇదుగో! నాన్న ఈ పాత స్ప్రింగ్ ఇచ్చాడు ఆడుకోడానికి"

పనికిరాదని పారేసిన మోటారు విడిభాగము పిల్లలకు అట వస్తువుగానే ఉండవచ్చు కాని ఆ భాగాన్ని ఫిరాయించి వేయించవలసిన వాళ్ల తండ్రికి ఎంతమాత్రం కాదు. ఆయనకు 5 లారీలు ఉన్నాయి. ప్రత్యేకంగా నేడు పన్నులన్నీ పెరిగిపోయి మొత్తం ఖర్చులు జీతాలు హెచ్చిపోయినప్పుడు వాటి నిర్వహణ ఖర్చులను పొదుపు చేసే పెద్ద సమస్యలో నిమగ్నుడై యున్నాడు అతడు. ఈ విధంగా బాగా పనిజేసే మోటారు విడిభాగం కొనేటప్పుడల్లా అది దిట్టంగా తయారై చాలాకాలం మన్ని ఫిరాయింపు ఖర్చులను అతి తక్కువగా ఉంచుతుందో లేదో అతడు తెలుసుకోవాలి.

1928 వ సంవత్సరము మద్రాసు ఆటో సర్వీసు స్థాపించినప్పటినుంచీ కూడా స్వదేశీవే కాకుండా విదేశీలనుండి దిగుమతి అయిన మోటారు విడిభాగాలను మేము అమ్ముతున్నాము. ఇన్ని దశాబ్దాలుగా మమ్ము నమ్ముకొని ఉండడంచేత బస్, లారీ మరియు కారు స్వంతదారులు దక్షిణ ఇండియాలో వారు వడిపే అన్నిరకాల బళ్లకు ఒకేరకంగా ఎట్టి ఎడ్డడి లేకుండా విశిష్టమైన మోటారు విడిభాగాలను తరచనమైన ధరకు అందజేయక తప్పింది కాదని గర్విస్తున్నాము. వాస్తవానికి 2 కోట్ల రూపాయల విలువకు పైబడిన మోటారు విడిభాగాలను నిలవజేసి ఉంచుతాము.

భారతదేశంలో టి వి సుంద్రం అయ్యంగార్ & సన్స్ మరియు సుందరమ్ మోటార్సును చేర్చి మోటారు విడిభాగాలను అమ్మే పెద్ద లోకు వర్తకులుగా చేసిన మా కాతాదారుల నమ్మకకు తగ్గ సేవజేస్తాము.

మద్రాసు ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు - బెంగుళూరు.

టి. వి. సుంద్రం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మదురై - తిరుచి - తిరునల్వేలి - పుదుక్కోట్టై - సేలం - కోయంబత్తూరు - త్రివేండ్రమ్.

సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు - బెంగుళూరు - శికింద్రాబాదు (ద)

(టి వి యస్ గ్రూపు కంపెనీలకు చెందిన సంస్థలు)

బస్ వ్యాపారస్థులకు కార్యసాధకమైన, తక్కువ ఖర్చుతో కూడిన ట్రాన్స్‌పోర్టు సేవా సహాయమును కల్గించి టివియస్ మీకు సేవజేస్తూంది.

MKT/TVS/MAS/2726

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ ఆషాఢ శుద్ధ అష్టమి శనివారం

శ॥ నవమి ఉ. 7-41; స్వాతి ఉ. 7 27; వర్జ్యం ప. 1-42 ల 3-30 కు.

తు॥ దశమి జూలై 19 ఆదివారం ఆ॥ దశమి ప 9-45; విశాఖ ప. 10-16; వర్జ్యం ప. 2-46 ల 4-34 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరింపని
వరవర యప్రియము తన మనంబునగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల్ కేశవా.
(మహాభారతము)

విద్యావేత్తల సంఘం

దేశ విద్యావిధానంలో పాతుకుపోయిన కశ్మలాన్ని తీసివేయడానికి విద్యామంత్రి శ్రీ చాగ్లా పూనుకోవడం ముదావహమైన విషయం. వీరికి పూర్వం విద్యావిధానాన్ని పరిష్కరించడానికి రెండు సంఘాలను నియమించడం జరిగింది. వాటి సిఫార్సుల ఆచరణవల్ల దేశానికి మేలుకంటే నష్టమే ఎక్కువ జరిగినట్లు కన్పిస్తుంది. ఈ సంఘాలు దేశవిద్యా విధానంలో ఏర్పడిన జాడ్యం విషయంగాక, బాహ్యస్వరూపాన్ని మాత్రమే పరిశీలించివున్న కారణంవల్ల ఆ సిఫార్సులు అమలు జరిపినా ఏమంత లాభం కలుగలేదు.

ఇప్పుడు శ్రీ చాగ్లా విద్యకు, విద్యావిధానాలకు సంబంధించిన నికల సమస్యలను పరిశీలించి సంస్కరణకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు 10 మంది సభ్యులతో ఒకకమిషన్ ఏర్పాటు చేశారు. ఈ కమిషన్‌లో దేశంలోని విద్యావేత్తలకేగాక, విదేశీ విద్యావేత్తలకుకూడా స్థానం కల్పించారు. అంతేగాక, ప్రఖ్యాతులైన నల్గురు విదేశీ విద్యావేత్తలను కమిషన్ సలహాదార్లుగా ఏర్పాటుచేశారు. వీరికేగాక ఇంకా ఇతరులను కూడా సలహాదార్లుగా నియమించే అవకాశం వుందని ఈ సందర్భంగా ప్రభుత్వం తీర్మానంలో పేర్కొంటున్నది.

ఇప్పుడు దేశంలో అమలు జరుగుతున్న విద్యావిధానం సెకండరీ స్థాయిలోగాని, విశ్వవిద్యాలయస్థాయిలోగాని అనేక లోపాలతో కూడివున్నదని అందరూ అంగీకరిస్తున్న విషయమే; దేశం అవసరాలకు, జాతి సంప్రదాయాలకు తగినట్లుగా లేదు. పూర్వం బ్రిటిష్ వారు ప్రవేశపెట్టిన విద్యాపద్ధతినే కొద్దిమార్పులతో విస్తరించి అమలు పరచడం జరుగుతున్నది. విజ్ఞానశాస్త్రాలకు, సాంకేతిక శాస్త్రాలకు ప్రాధాన్యం ఇస్తున్నా వాటిని విద్యార్థులు సరిగా నేర్చుకోడానికి తగిన సదుపాయాలు ఏర్పడిన జాడ కన్పించదు. ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కక ప్రమాణం, ఒక పద్ధతి చొప్పున ఈ విధానం అమలు జరుగుతున్నది. ఇందువల్ల విద్యార్థులుకూడా దెబ్బతినడం సంభవిస్తున్నది.

ఇప్పుడు ఈ కమిషన్ వివిధ సమస్యలను సాకల్యంగా పరిశీలన చేస్తుందనడంలో సందేహం లేదు ఎన్ని తానికి, భవిష్యత్తుకుకూడా ప్రయోజనకరమైన విధంగా సర్వసమగ్రమైన విద్యావిధానాన్ని రూపొందించడానికి ప్రభుత్వం తీర్మానించినట్లు కిమిషన్ సిఫార్సులు వుండాలని ప్రభుత్వం తీర్మానం పెట్టినట్లున్నది. ఈ కార్యాన్ని నిర్వహించడంలో వీరు భారతజాతి సంప్రదాయాలను, నైతిక విలువలనేగాక, అధునాతన విజ్ఞానార్జననుకూడా దృష్టిలోపెట్టుకుని సరిచేయవలసి వుంటుంది. అంతేకాక వీరు ప్రభుత్వానికి సమర్పించే సిఫార్సులు పాత కొత్తల మేలు కలయికగావుండి, భారతదేశంలో ప్రజాస్వామ్య ధర్మపరిపుష్టికేగాక స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, సాంఘిక న్యాయం, ప్రాతిపదికలుగాగల సమసమాజ నిర్మాణానికికూడా దోహదం ఇచ్చేదిగా వుండాలని ప్రభుత్వం కోరడంలో అర్థమిదే.

ఇక్కడి మరొక విషయం కూడా వుంది: భారతదేశం కోరుకుంటున్న విద్యావిధానం సమాజప్రయోజనాలతో వ్యక్తుల అవసరాలను, వ్యక్తుల అవసరాలతో సమాజలక్ష్యాలను సమన్వయపరచి వ్యక్తికి, సమాజానికి, దేశానికి, దేశం అనుసరిస్తున్న ధర్మానికి నూతన జీవంపోసే విధంగా వుండాలని కూడా ప్రభుత్వ తీర్మానం ధ్వనిస్తున్నది. ఇప్పుడు ఇంత మంది విద్యావంతులు, విద్యావేత్తలుగల ఈ సంఘం తన కార్యభారాన్ని సుగమంగా నెరవేర్చగలదని ఆశిస్తున్నాము.

రష్యాలో మార్పులు

రష్యాలోగాని, మరే ఇతర కమ్యూనిస్టు దేశంలోగాని ప్రభుత్వ పదవులలోను, పార్టీ పదవులలోను మార్పులు జరిగాయంటే అది ఆ యా దేశాలలో ఏవో లుకలుకలు ప్రారంభమైనవని గ్రహించడానికి ఒక గుర్తుగా వుంటున్నది.

అయితే ఇప్పుడు రష్యాలో జరిగిన మార్పులు(అధ్యక్షపదవిని శ్రీ మికోయాన్‌కు ఇవ్వడం అధ్యక్షుడుగా వున్న శ్రీ బ్రెజ్నెవ్‌కు పార్టీపదవి కల్పించడం) ఎటువంటివో పూర్తిగా తెలియరావడంలేదు. ప్రభుత్వ పదవినుంచి పార్టీలోకి రావడం హోదా హెచ్చింపేగాని తగ్గింపుకాదు. అందువల్ల శ్రీ బ్రెజ్నెవ్‌కు ఇది న్యూనస్థితి కాదు. కాని శ్రీ మికోయాన్ విషయం ఏమిటి? పూర్వం బుల్గానిన్‌ను ప్రధాని పదవి నుంచి అధ్యక్షపదవికి ఎత్తినప్పుడు, అది ఆయన పతనానికి దారి తీసింది. ఇప్పుడు మికోయాన్ విషయం?

మికోయాన్‌పై ఇంతవరకు 'పార్టీ వ్యతిరేక' అనే వదంతులు వినరాలేదు. పైగా ఇటీవలే ఆయన అతి ముఖ్యమైన రాజకీయయాత్ర కూడా జరిపి స్వదేశం చేరుకున్నారు. పోవియట్ రాజకీయవేత్తలలో అంతర్జాతీయంగా వీరికి వున్న ప్రశస్తి అపారమైంది. అంతేగాక ఇతడికి శ్రీ కృశ్చేవ్‌తో వివాదాలు ఏర్పడినట్లు రష్యాకు పూర్తి వ్యతిరేకులైనవారు కూడా అనడం లేదు.

అందువల్ల ఈ మార్పులకు పార్టీలో, ప్రభుత్వంలో తగాదాలకు ఏమీ సంబంధంలేదనే అనుకోవలసి వస్తున్నది. శ్రీ కృశ్చేవ్ తదనంతరం రష్యాలో ప్రధాని కాగల వ్యక్తి శ్రీ బ్రెజ్నెవ్ అన్న వదంతులు వున్నాయి. కాబట్టి శ్రీ కృశ్చేవ్ వీరిని అందుకు సిద్ధంచేయడానికే ఈ మార్పులు చేశారా అని కూడా అనుకోవలసి వస్తున్నది.

అయితే, ఇక్కడి మరో విషయం గమనించాలి. మికోయాన్ ఇటీవల ఇండోనీసియా, బర్మా మొదలైన దేశాలలో మంతనాలు జరిపివచ్చారు. పత్రికలలో ప్రచురితమవుతున్న వార్తలను బట్టి ఇండోనీసియాలో వీరు చేసిన ప్రయత్నం - (రష్యాకు ఆఫ్రేషియా-బాండుంగ్ పద్ధతి-సభలో స్థానానికి సంబంధించిన యత్నం) అంత సఫలం కాలేదేమోనని గ్రహించవలసి వస్తున్నది. బర్మాలో ఏమిజరిగిందో తెలియదుగాని, బర్మాకు చైనా నాయకులు హితోపదేశాలు చేయడం, రహస్యమంతనాలు జరపడం, ఒక సమిష్టి ప్రకటన చేయడం జరిగింది. ఈ ప్రకటనలో రష్యా ప్రసక్తి లేదుగాని, బర్మాలో జరిగిన రహస్య మంతనాలలో ఈ ప్రసక్తి వచ్చివుండదనడానికిలేదు. బర్మాలోకూడా మికోయాన్ దౌత్యం విఫలం అయిందా?

ఇప్పుడు మికోయాన్‌కు ఇచ్చిన పదవి ఉత్సవ విగ్రహం పదవివంటిది. రష్యా రాజకీయవేత్తలలో అగ్రశ్రేణికి చెందిన వ్యక్తికి ఈ పదవి ఇచ్చారంటే (ఇది నిజంగా సవ్యంగానే జరిగిందని అనుకున్నా) బయటి ప్రపంచం అనుమానించి తీరుతుంది. రష్యాలో ఇటీవల అధ్యక్షపదవిని నిర్వహించిన ఎవరూ తిరిగి ఆ దేశం రాజకీయాలలో తలఎత్తలేదు. ఇందుకు ఒక్క బుల్గానిన్ కథేగాక, మార్షల్ ఒరోషిలోవ్ ఉదంతంకూడా ఉదాహరణే అందువల్ల మికోయాన్‌కు ఇచ్చిన ఈ పదవి గతి అటో ఇటో చెప్పడం ప్రస్తుత పరిస్థితులలో కష్టమైన విషయం. ముందు ముందుగాని అసలు విషయం.

శ్రీ శంభుప్రసాద్

హైదరాబాద్, జూలై 17: ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్ నిన్నరాత్రి ఎమర్జెన్సీలో మద్రాస్ నుంచి హైదరాబాద్ వచ్చారు.

బాహ్య ప్రపంచంపట్ల చైనా నాయకుల దృక్పథం

మార్షల్ గ్రీన్
[అమెరికా ఉప విదేశాంగమంత్రి]

పీకింగ్ నాయకుల దృష్టిలో ఈ ప్రపంచం ఎల్లప్పుడూ రెండు కూటాల మధ్య విభజితం ఉంటుంది. ఒకటి తమ కూటాలు. దానిలో అంతా మంచి తప్ప చెడుగు ఉండదు. అంతా కొత్తదనమే. తామే చెప్పేది కాదనేవారంతా చెడ్డవారు. కుళ్లి కంపుకొట్టే కూటాలు. ఇదీ వారి దృష్టి. అమెరికాను గురించి వారి దృష్టి ఇదే. అంతేకాదు. తమతోడి కమ్యూనిస్టులలో కూడా కొందరిని గురించి వారి దృష్టి ఇదే.

ఈ సందర్భంలో ఈ చైనా నాయకత్వం ఏ రకమైన వాతావరణంలోనుంచి వచ్చిందో జ్ఞాపకం చేసుకోవటం అవసరం. ఇరవై అయిదు సంవత్సరాలకు పైగా అధికారంకోసం తీవ్ర పోరాటం సాగించిన వ్యక్తులు. ఒయిటి ప్రపంచంతో సంబంధంలేకుండా ఎక్కువ కాలం అడవుల్లో, కొండల్లో రహస్యంగా జీవితం గడిపినవారు. తమ దోరణిలో ప్రపంచాన్ని 'కాపాడ''టానికి కంకణం కట్టుకున్న వ్యక్తులు వీరు.

ఈ ప్రపంచాన్ని "కాపాడటం" ఎట్లా? ఈ విషయంలో వాళ్లకు కొన్ని స్పష్టమైన అభిప్రాయాలున్నాయి. అన్నిరకాల పోరాటాలలో కమ్యూనిస్టులు అరితేరి ఉండాలంటారు. వీరు. శాంతి, హింసలు జపిరంగ, రహస్య పోరాటాలు, న్యాయ, అన్యాయమార్గాల పార్లమెంటరీ రంగంలో దాని నెలువల ప్రజానీకంలో ఈ పోరాటం జరగాలంటారు. వీరు.

పీకింగు విదేశాంగ విధానం ఏమిటో ఇప్పటికీ ఎవరికీ అంతుబట్టక పోవటానికి ఈ రకమైన వారి నినాదాలే కారణం. వాళ్లకి రాజ్య విస్తరణ కాంక్ష ఎంతా? ఉంటే వారి కన్ను ఏయే దేశాలమీద ఉన్నట్టు? తమ చుట్టూ ఉన్న దేశాలను ఆక్రమించాలని చూస్తున్నారా? చరిత్రలో చైనా ఇటువంటి దోరణి ప్రదర్శించింది. ఈనాడు వారికి ఇంకా అంతకు మించిన కాంక్షలు ఉన్నాయా? అన్నీయు మంతనాలు జరిపివచ్చారు. పత్రికలలో ప్రచురితమవుతున్న వార్తలను బట్టి ఇండోనీసియాలో వీరు చేసిన ప్రయత్నం - (రష్యాకు ఆఫ్రేషియా-బాండుంగ్ పద్ధతి-సభలో స్థానానికి సంబంధించిన యత్నం) అంత సఫలం కాలేదేమోనని గ్రహించవలసి వస్తున్నది. బర్మాలో ఏమిజరిగిందో తెలియదుగాని, బర్మాకు చైనా నాయకులు హితోపదేశాలు చేయడం, రహస్యమంతనాలు జరపడం, ఒక సమిష్టి ప్రకటన చేయడం జరిగింది. ఈ ప్రకటనలో రష్యా ప్రసక్తి లేదుగాని, బర్మాలో జరిగిన రహస్య మంతనాలలో ఈ ప్రసక్తి వచ్చివుండదనడానికిలేదు. బర్మాలోకూడా మికోయాన్ దౌత్యం విఫలం అయిందా?

ఇప్పుడు మికోయాన్‌కు ఇచ్చిన పదవి ఉత్సవ విగ్రహం పదవివంటిది. రష్యా రాజకీయవేత్తలలో అగ్రశ్రేణికి చెందిన వ్యక్తికి ఈ పదవి ఇచ్చారంటే (ఇది నిజంగా సవ్యంగానే జరిగిందని అనుకున్నా) బయటి ప్రపంచం అనుమానించి తీరుతుంది. రష్యాలో ఇటీవల అధ్యక్షపదవిని నిర్వహించిన ఎవరూ తిరిగి ఆ దేశం రాజకీయాలలో తలఎత్తలేదు. ఇందుకు ఒక్క బుల్గానిన్ కథేగాక, మార్షల్ ఒరోషిలోవ్ ఉదంతంకూడా ఉదాహరణే అందువల్ల మికోయాన్‌కు ఇచ్చిన ఈ పదవి గతి అటో ఇటో చెప్పడం ప్రస్తుత పరిస్థితులలో కష్టమైన విషయం. ముందు ముందుగాని అసలు విషయం.

పాలు సంపాదించి బలదర్పంతో ఎదుటి దేశాలను బెదిరించి లొక్కుకోవాలని చైనా చూస్తున్నదా? ఇరుపొరుగు దేశాలపై, ఆ విధంగా ప్రాణభయం సంపాదించుకోవాలని యత్నిస్తున్నదా? పనితీరో సమర్థత పొంది తద్వారా అంతర్జాతీయంగా మరింత పలుకుబడి సంపాదించాలని దాని కోరికా!

చైనా విదేశాంగ విధానంలో దాదాపు ఇవి అన్నీ ఉన్నాయనే నా నమ్మకం.

ప్రత్యేకంగా వాళ్ల ఎత్తుగడలు, అక్కడ్కలూ ఏనైనా కావచ్చు. భవిష్యత్తు ఆయుదేనని ప్రపంచానికి రుజువు చేయాలన్నదే చైనా కమ్యూనిస్టుల తాపత్రయం. ఏ విషయం పచ్చినా "దూరద్రుగాలి పదమటికి వీస్తుంది" అనే దోరణిలో ఉంటారు. తమ సొంత ఆర్థిక వ్యవస్థ ఆరేళ్లుగా ఎదురుబొదురుగు లేకుండా ఉండిపోయి, మొత్తం కమ్యూనిస్టు ప్రపంచం సంటలు పండించుకోలేక, ధాన్యాలు ఇతర దేశాలనుంచి తెప్పించుకునే ప్రయత్నంలో ఉండగా ఆ ఇతర దేశాల ఆర్థిక వ్యవస్థలు కూలిపోతున్నాయని చెప్పగలగటానికి నిజంగా సాహసం కావాలి సుమా! అదే చైనా కమ్యూనిస్టు నాయకులు చేస్తున్నారు. ఏమైనప్పటికీ ఇతరదేశాలను బెదిరించటంలో, భయపెట్టడంలో, చైనా శక్తిని తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. చైనాచుట్టూ ఉన్న చిన్న దేశాలకు ముఖ్యంగా ఆ దేశాలలో కొన్ని కీలక ప్రాంతాలలో ఉన్న గ్రామాలకు, శివార్లకు, చైనా బెడద చాలా బలుకుల సమస్యగా ఉంటున్నది.

ఒకప్పుడు చైనా తన రాజ్య విస్తరణ వాంఛ తీర్చుకోటానికి సైనిక బలాన్ని ముఖ్యసాధనంగా పెట్టుకున్నది. అయితే 1954 నుంచి దూరప్రాచ్యంలో స్వేచ్ఛా దేశాలు బలపడుతూ ఉండటంవల్ల, కమ్యూనిస్టులు ఇక ఈ పద్ధతి లాభం తెచ్చనుకొన్నారేమో దొంగచాటు ప్రవేశాలకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఉత్తర వియత్నామ్‌లో అట్లానే చేశారు. తీవ్ర దోరణిగల కమ్యూనిస్టు పార్టీని నిర్మించి, రహస్య ఉద్యమాలు ఇరుగుపొరుగు దేశాలలో నడిపించటం వీరు చేస్తున్న పని.

ఇదంతా అందరికీ తెలిసిన సంగతే. అయితే ఎక్కువమందికి పరిగా తెలియని ఇతర దేశాల జాతీయ విప్లవాలను కమ్యూనిస్టు చైనా ప్రయోజనాలకు సిద్ధింపచేసుకునే పథకాలుగా వినియోగించుకోవాలని సూపర్ విదేశాంగ విధానపు ఎత్తుగడ గురించి చాలమందికి తెలుసుకోవలసివుంది. ఈ "జాతీయ విముక్తి ఉద్యమాలు" అనేవి తమకు కాబోయే కోటానికి అవకాశం ఇస్తాయని చైనా కమ్యూనిస్టుల ఆశ. అట్లా ఉన్న ప్రభుత్వాన్ని కూలదోసే ఉద్యమంలో తాము సహకరించి, ఆ తరువాత ఏర్పడే కొత్త ప్రభుత్వం తమ చెప్పుచేతల్లో ఉండేలాగ చూచుకోవాలని చైనా కమ్యూనిస్టుల యత్నం.

కనుక కమ్యూనిస్టు చైనా నుంచి ఎదురయ్యే మొదటి ప్రమాదం ఇతర దేశాలలో విద్రోహ శక్తులను పోషించటం.

ఇక రెండవ ప్రమాదం— నిజమైన ప్రమాదం స్వేచ్ఛా దేశాలలో కనుపించే బలహీనతలను అభిప్రాయ భేదాలను అది వినియోగించుకొంటుంది. ముఖ్యంగా ఆసియాదేశాల విషయంలో ఈ రకమైన లక్ష్యం కోసం ఎక్కువగా ప్రయత్నిస్తున్నది".

ప్రాచ్య, దక్షిణాసియాదేశాలు పదిహేను కాగా, వాటిలో సన్నెండు దేశాలకు 1945 అనంతరం స్వాతంత్ర్యం లభించింది. జాతీయ పరిపాలన నిర్వహణలో చాలా దేశాలకు అనుభవం లేదు. తన జాతీయవాదమూ, పలుసోపాల వ్యక్తిగతేతలు వెల్లువలా పొంగి, స్వాతంత్ర్యాలను సంపాదించుకొనటం జరిగింది. ఈ జాతీయవాదం స్వాతంత్ర్య సిద్ధికి, జాతీయ సమైక్యతా సాధనకు తోడ్పడినంతవరకు— అది ఆరోగ్యప్రదమైన, ప్రపంచ వ్యవహారాలలో నిర్మాణాత్మకమైన శక్తిగా ఉంటుంది. అయితే ప్రాంతీయ అనైక్యతను పెంచి తద్వారా కమ్యూనిస్టు దోపిడికి అవకాశం కల్పించడంవంటి వినాశకర పంథాలోకూడ జాతీయవాదం బక్కొక్కప్పుడుపోయే ప్రమాదం ఉంది. అంతేకాదు జాతీయవాదం మితిమీరినప్పుడు దేశంలో అవసరంగా పరిష్కరించుకోవలసిన ముఖ్యమైన జాతీయాభివృద్ధి కృషిమీద దృష్టిని కేంద్రీకరించుకోవటం జరగకపోవచ్చునుకూడా

కమ్యూనిస్టుచైనావల్ల నిజమైన ప్రమాదంగల మరొక (మూడవ) రంగంకూడా ఉన్నది.

ఈనాడు ప్రపంచంలో కొన్ని తీవ్ర ప్రమాదకర సమస్యలున్నాయి. కొన్నిచోట్ల ప్రజలలో సంతృప్తి ఉంది. ఇవి కమ్యూనిజం సృష్టించిన సమస్యలు కావు. కానీ వాటిని వినియోగించుకోటానికి కమ్యూనిస్టులు ఎల్లప్పుడు కాచుకుని ఉంటారు.

చిరకాలంగా స్వాతంత్ర్యం అనుభవిస్తున్న దేశాలకూ, కొత్తగా స్వతంత్రమైనజనశాలకూ మధ్య నీరికలూ, సంపన్న దేశాలూ, బడుగు దేశాలు అనేమాటలమధ్య పెరుగుతున్న వ్యత్యాసం, మైనారిటులు, దేశాలను చీలుస్తున్న జాతి భేదాలు, పంటి మానవచరిత్రలోని క్లిష్ట వాస్తవాలూ, ప్రపంచంలోగల వైవిధ్యం వంటివాటిని ఎలియోగించుకోటానికి కమ్యూనిస్టులు ఎల్లప్పుడూ చూస్తారు.

ఏది ఏరవై సంపన్నరాల క్షీణం, పెరుగుతున్న ఆశాభావ విప్లవం గురించి చెప్పుకుంటూ ఉండేవాళ్లం. ప్రపంచంలో పెనుకపిక్కి ఉన్న ప్రాంతాలలో ఈ ఆశలు మొత్తం మీద ఇంకా తీరలేదు. జాతీయ స్వాతంత్ర్యం వచ్చిందంటే, సాంప్రదాయిక వ్యవసాయ సమాజాలుకూడా ఆనతికాలంలో ఆధునికమై, పారిశ్రామికం కాగలవన్న కలలు చాలమంది హృదయాలలో కరిగిపోతూ ఉంటాయి. ఆ ఆశలను ప్రజలు అంత తేలికగా విడనాడుకోరు. అవి సార్థకం కాకుండాపోతుంటే కొందరు మరింత తీవ్రపద్ధతులు అవలంబించాలనుకోవచ్చు. అట్లా ఆశల పెరిగి ఉన్నచోట చైనా కమ్యూనిస్టులు ఆ పరిస్థితిని వినియోగించుకోవటం పరిపాటి.

అయితే ఇందులో వారెంతవరకు సఫలం అగుతారు? చివరికి చైనా కమ్యూనిస్టులు తమ ఆశయం నెగ్గించుకోగల్గుతారా?

నామట్టుకు నాకు అట్లా జరుగుతుందని తోచదు. దేశంలో వారెదుర్కొన్న సంధిగ్ధావస్థలు, విదేశాలలో కనుపించే బలహీనతలను అభిప్రాయ భేదాలను అది వినియోగించుకొంటుంది. ముఖ్యంగా ఆసియాదేశాల విషయంలో ఈ రకమైన లక్ష్యం కోసం ఎక్కువగా ప్రయత్నిస్తున్నది.

ఇక రెండవ ప్రమాదం— నిజమైన ప్రమాదం స్వేచ్ఛా దేశాలలో కనుపించే బలహీనతలను అభిప్రాయ భేదాలను అది వినియోగించుకొంటుంది. ముఖ్యంగా ఆసియాదేశాల విషయంలో ఈ రకమైన లక్ష్యం కోసం ఎక్కువగా ప్రయత్నిస్తున్నది.

ఈ సందర్భంలో ఈ చైనా నాయకత్వం ఏ రకమైన వాతావరణంలోనుంచి వచ్చిందో జ్ఞాపకం చేసుకోవటం అవసరం. ఇరవై అయిదు సంవత్సరాలకు పైగా అధికారంకోసం తీవ్ర పోరాటం సాగించిన వ్యక్తులు. ఒయిటి ప్రపంచంతో సంబంధంలేకుండా ఎక్కువ కాలం అడవుల్లో, కొండల్లో రహస్యంగా జీవితం గడిపినవారు. తమ దోరణిలో ప్రపంచాన్ని 'కాపాడ''టానికి కంకణం కట్టుకున్న వ్యక్తులు వీరు.

ఈ ప్రపంచాన్ని "కాపాడటం" ఎట్లా? ఈ విషయంలో వాళ్లకు కొన్ని స్పష్టమైన అభిప్రాయాలున్నాయి. అన్నిరకాల పోరాటాలలో కమ్యూనిస్టులు అరితేరి ఉండాలంటారు. వీరు. శాంతి, హింసలు జపిరంగ, రహస్య పోరాటాలు, న్యాయ, అన్యాయమార్గాల పార్లమెంటరీ రంగంలో దాని నెలువల ప్రజానీకంలో ఈ పోరాటం జరగాలంటారు. వీరు.

పీకింగు విదేశాంగ విధానం ఏమిటో ఇప్పటికీ ఎవరికీ అంతుబట్టక పోవటానికి ఈ రకమైన వారి నినాదాలే కారణం. వాళ్లకి రాజ్య విస్తరణ కాంక్ష ఎంతా? ఉంటే వారి కన్ను ఏయే దేశాలమీద ఉన్నట్టు? తమ చుట్టూ ఉన్న దేశాలను ఆక్రమించాలని చూస్తున్నారా? చరిత్రలో చైనా ఇటువంటి దోరణి ప్రదర్శించింది. ఈనాడు వారికి ఇంకా అంతకు మించిన కాంక్షలు ఉన్నాయా? అన్నీయు అంతేకాదు. ప్రతి సమస్యను 'సోషలిస్టు' పరిష్కారాన్ని వర్తింపజేయాలని చైనా నాయకులు పట్టుదల. ప్రజలను ప్రోత్సహించి చేయించే పనిని సిద్ధాంతాలు బాగానే చేయుచున్నవని చదవు వారు భావిస్తుంటారు. పనిచేసే పద్ధతి రూపొందించాల్సి వారు అనుసరిస్తారా?

చరిత్రసంబంధి ఒక విషయం స్పష్టం అవుతున్నది. కమ్యూనిజం ద్వేషసహితమైతే. ద్వేషం ఎంత పట్టంగా ఉంటే కమ్యూనిజం అంత బలంగా ఉంటుంది.

ప్రజల కోరికలను, ఉపయోగించుకుని, వారిలోని అసంతృప్తిని ఆసరాచేసుకుని వారికి దగ్గరగా ఉంటూ వారిని మంచిచేసుకుని, అధికారంలోకి వచ్చిన చైనా కమ్యూనిస్టు నాయకులు ఇప్పుడు ఆ ప్రజలనే మభ్యపెట్టి పాలకుని ఇష్టపడ్డారే ప్రజల ఇష్టపడ్డారు కావాలన్న పిరధోరణిలో పడిపోయినట్లు వున్నారు. సైనిక యంత్ర నిర్మాణంకోసం ఇతర దేశాలమీద జబర్దస్తీచేసి సాహసాలు చేయటంకోసం ప్రజల ఆర్థికసంక్షేమాన్ని బలిపెట్టే, "పోసరిజం" అని తాను చెప్పుకుంటున్నదానిని సాధించటంకోసం ప్రజలను బలిపెట్టే కార్యక్రమాలను ప్రజలు బలపరచకపోతే అది నాయకుల తప్పేగాని ప్రజలతప్పు కాదు.

చైనా స్థితిగతులు అక్కడి నాయకత్వం తప్పుచేసినా సరవలేదన్న స్థితిలోలేవు. తల పొగరు విధానాలు, సిద్ధాంతాల పట్ల ఆధ్యాలు చైనాకు తలకు మించిన వ్యవహారాలు. మావుపులందరి లాగానే కమ్యూనిస్టులకు కూడా పరిపాటుగా ఉంటాయన్న గుర్తింపు చైనానాయకులకు ఇప్పటికైనా కల్గిఉండవలసింది. వారి పాలం సేర్చుకొంటే, లబు చైనాకు, ఇటు దాని ఇరుగుపొరుగు దేశాలకుకూడా కష్టాలు తెస్తున్న వారి వైఖరి మారవచ్చు. ఇతర ప్రజలతో ఇతర సిద్ధాంతాలతో కలిసి మెలగగల గుణం అలవడుకుంది.

70 కోట్ల చైనాప్రజల దీనస్థితి గతాన్ని చూచినప్పుడు మనకు రెండు ప్రతిబింబాలు కనిపిస్తాయి. ఒకవైపు, అసహనంతో బాధ్యతా రహితంగా, దుందుడుకుతనంతో వ్యవహరించే నాయకత్వం, మరొకవైపు గొప్ప ప్రాచీన నాగరికత ఉన్నాయి. వాస్తవానికి, ఈ నాగరిక కమ్యూనిస్టు దాడికి లొంగిపోవటానికి ఇది ఒప్పుకుని నిలువగలదనుకోవటం. చైనా వారిలో పాటు ఈ లోకంలో నివసిస్తున్న మనం, వారి గొప్ప చరిత్ర ఎరిగిన మనం, ఒక బాతాగా, వారి గుణగణాలను తెలిసి ఉన్న మనం, ఇప్పటి నాయకుల ఉన్మాదం ప్రయోగానంతరం తరిగి ఆ చెనుకటి సహనం, అనుకంప గుణాలు చైనాలో నర్తిల్లగలవని ఆశించుదాము. అయినంటి రోజు వస్తుందని అది ప్రపంచ శాంతికి చాలా ముఖ్యమైనదని నా భావం.

గత అయిదునంవత్సరాలలో చైనా ఎదుర్కొన్న విపరీత కష్టాలకు కారణం మనం కాదు. అందుకు మన ప్రమేయం ఏమీ లేదు. అని మనకు సంతోషం కల్గించేదికాదు. ఎందుకంటే వాటివల్ల బాధపడింది చైనా దేశ ప్రజలు. కమ్యూనిజపు అసంబద్ధకృత్యాల వల్లనే ఇవి సంప్రాప్తించాయి. ముఖ్యంగా మావో బ్రాండు కమ్యూనిజం ఇందుకు కారణం. చైనా, రష్యాలా తగాదాకుకూడా మన ప్రమేయం ఏమీలేదు. దానికి అసలు కారణం వారివారి జాతులమధ్య విరసం. కాగా, దృక్పథాలు, పరిస్థితులుకూడా వికటించాయి. అంతే. అయితే, మనం, చైనా ప్రజలు తిరిగి స్వతంత్ర వాయువులు పీల్చుకొనగలిగేలాగ తోడ్పడగల చర్యలన్నీ తీసుకోవాలి.

1963 జూన్‌లో ప్రెసిడెంటు కెనెడీ ఇట్లా చెప్పారు: 'ఈనాడు అందకుండా ఉన్న పరిష్కారాలుకూడా అందుబాటులోకి వచ్చేలాగా కమ్యూనిస్టు కూటమిలో నిర్మాణాత్మకమైన మార్పులు రాగలవన్న ఆశాభావంతో మనం శాంతికృషిని విడువకుండా చేయాలి. నిజమైన శాంతికోసం అంగీకారానికి రావటం కమ్యూనిస్టుల ప్రయోజనం దృష్ట్యాకూడా అవసరమయ్యేలాగా మన వ్యవహారాలు జరగాలి."

మన అవసరాలను తీర్చుకోగా, ఆరు లక్షల టన్నుల మనం ఎగుమతి చేశాం. ఈ ఏడాది గూడా ఆరులక్షల దాకా ఏర్పాటైన కోటాలో 50,000 లు మిగులు ఉండగానే ఎగుమతి నిషేధించాలని కేంద్రానికి చెప్పాం. బస్మతీ రాష్ట్రంలో కాలమాన పరిస్థితులు అనుకూలంగాలేవు. వర్షంలేదు. చెరువులు ఎండిపోయాయి. అయివల్ల ఈ విషయమై కొంత జాగ్రత్తగానే ఉన్నాం."

"పనక ధరల దుకాణాలను తెరిచినంతమాత్రాన ఈ సమస్యకు పరిష్కారం లభించదు. ఆహార ధాన్యాలకు గరిష్ఠ ధర నిర్ణయించ వద్దనుకున్నాం. ఈ ఆహార ధాన్యాల పథకం క్రింద రు. 40 లక్షలు మందికాలైంది. జిల్లాకు ఒక సప్లయ్ అధికారి ఉంటాడు. తాలూకాకు ఒక తాసిల్దారు ఉంటాడు. డెప్యూటీ తాసిల్దారు ఉంటాడు. ఆహార ధాన్యాల రైస్‌మిల్లింగు ఆర్డరు ఇంకా అమలులో ఉన్నది. 12,000 మంది రైస్‌మిల్లర్లు ఉన్నారు. వారికి అనుబంధించిన దుకాణాలకు సరుకు సప్లయి చేయాలి. లేకపోతే వారు దండించబడతారు. పేద దారుల దగ్గరనుంచి ఆక్రమంగా నిలువలు ఉన్నప్పుడు పిట్టబంది సరుకు స్వాధీనం చేసుకునే అధికారం ఉంటుంది. ఇప్పుడు రాష్ట్రంలో 1300 చౌక దుకాణాలు ఉన్నవి. వైనారం మరొక అయిదువందలు పెడతాం. వారంలో దుకాణాలకి అయిదు రోజులు అయిదు క్వింటాళ్ల ధాన్యం ఇస్తాం. 30,000 టన్నుల ధాన్యం అప్పుడే నిలుకి అందజేయడానికి సిద్ధంగా ఉంది. సాధారణంగా ఆదిలో ఇచ్చిన అంచనాలకు, నూటికి అయిదారు వంతులు పంట ఎక్కువగానే ఉంటుంది. స్వరాజ్యం వచ్చాక పదికోట్ల జనాభా పెరిగింది. అయితే దిగుమతులు అంతే చేసుకుంటున్నాం.

"గోధుమ ధర బాగా పెరిగిందన్నారు. అందరికీ పంజాబు గోధుమయే కావాలంటే ఎక్కడనుంచి వస్తుంది? విదేశాలనుంచి వచ్చే గోధుమ దండిగా ఇస్తగలం. ఆరు పట్టణాలలో—హైదరాబాదు, విశాఖపట్నం, కాకినాడ, కర్నూలు, కడప, వరంగల్లులలో—సౌకర్యమైన ధరలకు ఎరువులు, విత్తులు ఇచ్చేరు.

సవరణ

మద్రాస్, జూలై 17: జూలై 16 వ తేదీ ఆంధ్రపత్రిక నాల్గవపుట మూడవకాలంలో శ్రీ అనుము లరామన ధశాసి,ీ వ్రాసిన వ్యాసములో 14 వ పంక్తిలో 31-6-64 బదులు 31-5-64 అని పాఠకులు చదువుకోవ్రార్థన. (పం.)

ఆహార ధాన్యాల సరఫరా సిబ్బంది నియామకం

ఇందుకు నలభైలక్షలు కేటాయింపు: శాసనసభలో బలరామిరెడ్డి వెల్లడి

('ఆంధ్రపత్రిక ప్రతినిధి')

హైదరాబాదు, జూలై 16:

ప్రభుత్వం ప్రజలకు ఆహారధాన్యాలను అందచేసే విషయంలో కేంద్రప్రభుత్వానుమతిపై వెంటనే సిబ్బందిని నియమిస్తున్నదని, ఇందు నిమిత్తం రు 40 లక్షలు కేటాయించడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఏ. బలరామిరెడ్డి యిన్వాళ శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడు ప్రతిపాదించిన తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానంగా చెప్పారు. అనధికార తీర్మానం ఓటుకు పెట్టగా వీగిపోయింది. సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానంలో వున్నారు.

మంత్రి శ్రీ బలరామిరెడ్డి ఇలా చెప్పారు

డి. సి. సి. అధ్యక్షులు క్రమశిక్షణ చర్యలు తీసుకోరాదు

ఎ. ఐ. సి. సి. నిబంధనలను వివరిస్తూ ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 15: ఏ పరిస్థితులలోనూ కాంగ్రెసు సభ్యులపై క్రమశిక్షణ చర్య తీసుకునే అధికారం జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షులకులేదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుసంఘం కార్యదర్శి శ్రీ కిరం సిద్ధారెడ్డి నేడు ఇక్కడ చెప్పారు.

జిల్లా కాంగ్రెసుసంఘం అధ్యక్షులు, కాంగ్రెసు సభ్యులపై క్రమశిక్షణచర్య తీసుకుంటున్నారంటూ వెలువడిన కొన్ని వార్తలను ప్రస్తావించి, ఆయన నేడు ఒక ప్రకటన జారీచేశారు.

జిల్లా కాంగ్రెసుసంఘం అధ్యక్షులు, ఒక పి.సి.సి. లేదా ఎ.ఐ.సి.సి. సభ్యుని మీదగాని, శాసనసభల లేక పార్లమెంటు సభ్యుని మీదగాని అలాంటి చర్య తీసుకొనటం అక్రమమే కాక, ఎ.ఐ.సి.సి. రూపొందించిన "క్రమశిక్షణ నిబంధనల" వనుసరించి ఆక్షేపనీయమని కూడా ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ సిద్ధారెడ్డి ఇంకా ఇలా అన్నారు: "కొన్ని జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు కాంగ్రెసు సభ్యులమీద క్రమశిక్షణ చర్య తీసుకుంటున్నట్లు పత్రికలలో వార్తలు చూచాను. ఇది చాలా తీవ్రమైన విషయం కాబట్టి క్రమశిక్షణ తీసుకునేందుకు ఎ. ఐ. సి. సి. నిర్ణయించిన పద్ధతి ఏమిటో జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షులదృష్టికి తీసుకు రావలసాను. ఎ.ఐ.సి.సి. నిర్ణయించిన క్రమశిక్షణ నిబంధనల వనుసరించి, జిల్లాకాంగ్రెసు సంఘాల కార్యవర్గాలకు తమక్రింద పని చేస్తున్న సంఘాలమీద, డి. సి. సి. సభ్యుల మీద, దానిక్రింద పనిచేసే సంఘాలమీద మాత్రమే చర్య తీసుకునే అధికారం ఉంది. ఈ అధికారం అయినా కార్యవర్గాలకేగాని అధ్యక్షులకులేదు. అయితే పి. సి. సి లేదా ఎ. ఐ. సి. సి. సభ్యుల మీదగాని శాసనసభ లేదా పార్లమెంటు సభ్యులమీదగాని ఈ చర్య తీసుకునే అధికారం డి. సి. సి. లకు లేదు. అలాంటి సందర్భాలలో తగు చర్య తీసుకోవలసింది పై అధికారులకు సిఫారుచేసే అధికారం మాత్రమే డి. సి. సి. కార్యవర్గాలకు ఉంటుంది. ఎట్టి పరిస్థితులలోనూ ఏ సభ్యునిపట్ల తాత్కాలికంగా బహిష్కరించే అధికారం డి. సి. సి. అధ్యక్షులకులేదు. అంతేకాక, ఎ. ఐ. సి. సి. నిబంధనల వనుసరించి, కనీసం రెండు నెలల వ్యవధి ఇచ్చి సంజాయిషీ చెప్పుకునే అవకాశం కల్పించనిదే ఏ సంఘం మీదగాని, వ్యక్తి మీదగాని క్రమశిక్షణచర్య తీసుకునే వీలులేదు. క్రమశిక్షణకు భంగం కలిగిందనీ డి. సి. సి. అధ్యక్షుడు భావిస్తేనే, ఆయన మాచేపై లాభేదు జారీచేయవచ్చు.

"ఇది పార్టీ అంతరంగిక వ్యవహారం కనుక, దీనిపై తుది నిర్ణయాలు పి. సి. సి. స్థాయిలోనే జరగాలి గనుక, క్రమశిక్షణ చర్యలను తీసుకోవటంలో పార్టీ నియమావళిని, మరి తప్పకుండా పాటించవలసిందనీ, క్రమశిక్షణ చర్యల విషయంలో తొందరపడ్డ పత్రికా ప్రకటనలు చేసే పద్ధతిని అనుసరించవద్దనీ డి. సి. సి. ల అధ్యక్షులందరికీ నేను జ్ఞాపకం చేస్తున్నాను.

నీటి మార్గాలకు నిర్వచనం

ప్రభుత్వబిల్లుకు ప్రతిపక్షం ప్రతిఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16: ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ (బోదులు నిర్మాణం, నిర్వహణ) బిల్లుకు నేడు శాసన సభలో ద్వితీయ పఠనము సమయంలో ప్రతిపక్షము తీవ్ర అసమ్మతిని వెల్లడించారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానములో ఉన్నారు.

రెవిన్యూమంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డి నిన్న సాయంత్రం సెలెక్టు కమిటీ నివేదికను సభవారికి అందజేశారు.

సెలెక్టు కమిటీ బిల్లులో కొన్ని మార్పులు చేశారు. వానిలో నీటి మార్గాల నిర్వచనకు సంబంధించింది ముఖ్యమైంది.

"నీటి మార్గము అంటే ఇరిగేషన్ ప్రాజెక్టునుండి నీరు అందుకొని ప్రాజెక్టుక్రింద ఆయకట్టుతో చేరిన భూములకు నీరు పరఫరా చేసే ప్రభుత్వ బోదులు, ఇరిగేషన్ ప్రాజెక్టునుండి నీరు పరఫరా అయ్యేమార్గము, తూములు మొదలైన అన్ని అనుబంధ నిర్మాణాలు చేరుతాయి" అని సెలెక్టు కమిటీ నిర్వచనమును విస్తృతము చేసింది.

ఇందువలన ప్రాజెక్టులవలన లాభము పొందేవారు అడవులుగా చెల్లించవలసి వస్తుందని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ కె. గోవిందరావులార్లు అసమ్మతి నివేదికలు ఇచ్చారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద బోదులు, నీటి మార్గాలకు రు. 12 కోట్లు, ఖర్చు అంచనా చేయబడిందని, నిర్వహణము విస్తృతము చేసిన ఫలితముగా వెనుకబడిన ప్రాంతాల రైతులు బోదుల నిమిత్తము రు. 12 కోట్లు చెల్లించుకోవలసి వస్తుందనీ, ఈ అంశాన్ని భూమి శిస్తు క్రింద రు. 15 నుండి 22 లు అదనపు వన్నులు, రు. 20 లు అభివృద్ధి పన్నులు దృష్టిలో ఉంచుకొని పరిశీలించాలని అసమ్మతి నివేదికలో తెలియజేశారు.

నేడు రెవిన్యూమంత్రి ఈ బిల్లును ద్వితీయ పఠనమునకు సభ ముందుంచగానే కమ్యూనిస్టుపార్టీ ఉప నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి నిశితంగా విమర్శించి శ్రీ తాంగము దీనిని ప్రతిఘటించగలరని హెచ్చరించారు.

ఈ బిల్లును, రైతులపై అధిక భారము వేయుదానికి ఒక కొత్త ఎత్తుగా శ్రీ నాగిరెడ్డి వర్ణించారు.

శ్రీ నాగిరెడ్డి ఇంకా ఇలా పేర్కొన్నారు: "ఈ బిల్లు ద్వారా ప్రభుత్వము నీటిమార్గాలు నిర్వహణ బాధ్యతను రైతులపై వేస్తున్నారు. రైతులు నీటి తీరువా, అభివృద్ధి పన్నులాంటి వానితో క్రుంగిపోతున్నారు. దీనితో వారి నడుము పూర్తిగా విరిగిపోతుంది. రైతులతో మాటికి 80 నుండి 100 వరకు పెరిగి పోతుంది. గుడ్డిగా ప్రభుత్వము ఆదేశం పన్నులు, భారం మోపుతూఉంటే అధిక ఆహారోత్పత్తి సాధ్యంగాదు. ఈ అన్యాయమైన శాసనాన్ని రైతులు ప్రతిఘటించి తీరుతారు.

శ్రీ కె. గోవిందరావు సెలెక్టు కమిటీని గంటన్నరలో ఆదాడించాలని తొందరపెట్టారని చెప్పి బిల్లును విమర్శించారు.

శ్రీ యన్. గిరిప్రసాదరావు నీటివనరులు పూర్తిగా వినియోగం గావాలంటే బోదులు, నీటి మార్గాల నిర్మాణము నిర్వహించవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని, ఇప్పుడు ఈ బాధ్యతను రైతులపై నెట్టుతున్నారని చెప్పారు.

ఈ బిల్లు ఫలితంగా ఒక్క నాగార్జునసాగర్ ప్రాజక్టు క్రిందనే రైతులు అదనంగా ప్రభుత్వానికి రు. 12 కోట్లు చెల్లించవలసి వస్తుందని ఆయన అన్నారు.

ఆంధ్రలో బియ్యం సేకరణ

జూన్ వరకు 1 లక్షా 40 వేల టన్నులు

హైదరాబాద్, జూలై 16: ఈ సంవత్సరారంభంనుంచి జూన్ ఆఖరువరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 1 లక్షా 40 వేల టన్నుల బియ్యాన్ని సేకరించాయి.

నేడు శాసనసభలో వ్రాతపూర్వకముగా ఇచ్చిన సమాధానము ద్వారా సరుకు యాన తున్న కేంద్రము తీసుకున్నట్లు రాష్ట్రప్రభుత్వసూరి చౌదరి దుకాణాలకు కేంద్ర నిల్వలనుండి ఇస్తున్నట్లు వ్యవసాయమంత్రి తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం, ధాన్యమునిల్వకు 11 కేంద్ర గిడ్డంగులు, రాష్ట్ర ప్రభుత్వము క్రింద 148 గిడ్డంగులు వున్నట్లు ఆయన చెప్పారు.

రాష్ట్రంలో సాధారణంగా ధాన్యం మిగులు 8.5 నుండి 9 లక్షల టన్నులవరకు వుంటుందనీ, ఈ సంవత్సరము 9 లక్షల టన్నులకు తక్కువగా అందనా వేయబడిందనీ మరో ప్రశ్నకు సమాధానముగా మంత్రి చెప్పారు.

విజయవాడ బస్సు కార్మిక తగాదా

హైదరాబాద్, జూలై 16: విజయవాడ నగరబస్సు కార్మిక యూనియన్, 16 గురు బస్సు యజమానులమధ్య ఏర్పడిన తగాదాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పరిష్కారం నిమిత్తం హైదరాబాద్‌లోని కార్మిక ట్రిబ్యునల్‌కు పంపించింది.

న్యూఢిల్లీ, జూలై 15: భోజనము బిల్లులు తయారుచేయుటలో వంటిని పద్ధతిని అనుసరిస్తున్నందుకు అసమ్మతిగా నేడు ట్రిప్లికేన్‌లోని విక్టోరియా హాస్టల్ విద్యార్థులు భోజనము మానేశారు.

విద్యావిధానసంస్కరణలకు 16 గురు నిపుణులతో సంఘం ఏర్పాటు

డా॥ కొఠారీ అధ్యక్షత: విదేశీ సలహాదార్లుగా సర్ ఎరిక్ యాష్బీ, ప్రొ ఫెసర్ బ్లాకెట్, సర్ విలిస్ జాక్సన్‌లకు స్థానం

న్యూఢిల్లీ, జూలై 16:

భారతదేశంలో సర్వమైన విద్యాపద్ధతిని సమగ్రంగా సమీక్షించి, పరిశీలించి, విద్యయొక్క అన్ని స్థాయిలలోను జాతీయమైన విధానాన్ని రూపొందించడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం నిపుణులతో ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసింది.

ఇటువంటి కమిషన్‌ను దేశంలో ఏర్పాటుచేయడం ఇదే మొదలు: దీనికి విశ్వవిద్యాలయాల గ్రాంటుల సంఘం అధ్యక్షులు డా॥ డి. ఎస్. కొఠారి అధ్యక్షులుగా వుంటారు.

ఈ కమిషన్‌లో మొత్తం 16 మంది సభ్యులు. వీరిలో ఐదుగురు విదేశీ విద్యావేత్తలు.

ఈ కమిషన్‌కు సలహాదారులుగా పనిచేసే సభ్యులు విద్యావేత్తల పేర్లుగూడా నేడు ప్రకటింపబడినాయి.

వారు: (1) సర్ ఎరిక్ ఆష్బీ; (2) ప్రొఫెసర్ పి ఎం. ఎస్. బ్లాకెట్; (3) సర్ విలిస్ జాక్సన్; (4) ప్రొఫెసర్ ఫ్రెడరిక్ సెయిట్జ్. వీరిలో మొదటి ముగ్గురు బ్రిటిష్‌వారు. నాల్గవ అయన అమెరికావారు.

వీరినేగాక ఇంకా మరికొంతమంది విదేశ నిపుణులనుగూడా ముందుముందు ఈ కమిషన్‌కు సలహాదార్లుగా నియమించవచ్చు.

ఇప్పటి ప్రభుత్వం ఈ సమీక్షను, పరిశీలనను ఒకఉద్దేశం నెఱవేరుటకు జరిపిస్తున్నది. సాధ్యమైనంత త్వరలో జాతీయజీవనంలో అన్నిరంగాలకు శక్తివంతమైన బలాన్ని వేకూర్చడానికి సమర్థమైన—సమస్థితి కల్గిన సుసంయోజితమైన, పరిపుష్టమైన జాతీయ విద్యాపద్ధతిని ఇందుకుమూలంగా సాధించడానికి ప్రభుత్వం సంకల్పిస్తున్నది. ఇదే ప్రభుత్వం ఉద్దేశం.

ఈ కమిషన్ తన తుది నివేదికను 1966 మార్చి 31 లోగా సమర్పిస్తుంది. అవసరంగా కొన్నికొన్ని కార్యక్రమాలను అమలుపరచడం అవసరమైతే విద్యాసమస్యల తాలూకు పరిమిత రంగాలకు సంబంధించి ఈ కమిషన్ తాత్కాలికమైన నివేదికలు సమర్పిస్తూ వుండవచ్చు.

భారతదేశంలో వర్తమానానికి, భవిష్యత్ కాలానికి పనికివచ్చే విద్య స్వరూపం ఏమిటో తేల్చడానికి ఇటువంటి కమిషన్‌ను ఒకదాన్ని నియమించగలమన్న నిర్ణయాన్ని కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా గత మార్చిలో 12 వ తేదీనాడు లోక్‌సభలో ప్రకటించి వున్నారు. రాధాకృష్ణన్ సంఘము, ముదలియార్ సంఘము వరుసగా విశ్వవిద్యాలయ విద్యను పెంచడానికి విద్యనుగురించి మాత్రమే పరిశీలన జరిపివున్నాయి.

ఈ కొత్త కమిషన్ ఏర్పాటుకు గురించిన తీర్మానాన్ని కేంద్రప్రభుత్వం నేడు ప్రకటించింది. జాతీయమైన విద్యా విధానంయొక్క లక్ష్యము, గమ్యస్థానము భారతజాతియొక్క సంప్రదాయాలలోను, మేలికమైన విలువలలోను పాదుకొనివుండాలి. అంతేగాక దేశంలో ఇంకా నిర్మితమైని చెందవలసివున్న అధునాతన సమాజంయొక్క ఆశయాలకు, అవసరాలకు అనుగుణంగా వుండాలి అని కేంద్రప్రభుత్వం తన యా తీర్మానంలో పేర్కొన్నది.

సమాజంలో ఏమి పరివర్తనం తెచ్చిపెట్టాలన్నా అర్థికంగా అభివృద్ధిని సాధించాలన్నా, విద్య, అందులోను ముఖ్యంగా విజ్ఞానశాస్త్ర విద్య, సాంకేతికవిద్య అవసరము, ప్రధానము అయిన ఉపకరణము అవుతున్నాయి. స్వాతంత్ర్యము, సమానత్వము, న్యాయము ప్రతిపదికలుగాల నూతన సమాజధర్మాన్ని, వ్యవస్థను దేశంలో నెలకొల్పాలన్న ప్రయత్నం సహజం కాకపోతే సాంప్రదాయసిద్ధమైన విద్యాపద్ధతిలో ప్రమాణంలోను, పరిమాణంలోనుగూడా విప్లవాన్ని తీసుకురావలసివుంది అనికూడా తీర్మానంలో పేర్కొనబడింది.

యథార్థమైన ప్రజాస్వామ్యధర్మ నిర్మాణంలోను, జాతీయసంయోజనానికి, ఐకమత్యానికి ప్రోత్సాహాన్ని, ఉద్దీప్తిని కల్గించడంలోను, విద్యకువున్న కీలకమైన భూమికను ఈ తీర్మానం నొక్కి వక్కాణించింది. జాతీయ సౌభాగ్య శ్రేయస్సులకు విద్య కీలకమువంటిది అన్నది.

"పథకం పెట్టుబడివల్లను దానిప్రతిఫలం మానవసంపదమీద పెట్టుబడివల్ల వస్తుంది. ఇందులో విద్య అతి ముఖ్యమైనది" అని ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

ఈ తీర్మానంలో ఇంకా ఇట్లా వున్నది. "దేశంలో విద్యయొక్క అన్ని స్థాయిలలోను పరిమాణం దృష్ట్యా అద్భుతమైన అభివృద్ధి సాధించబడింది. అయితే ఈ విద్యాభివృద్ధికి సంబంధించిన అనేక అంశాలపై విస్తృతమైన అసంతృప్తి ప్రబలివుంది. ప్రమాణాల నిషయంలో జాతీయ విధానాలు, కార్యక్రమాలు సవ్యంగా, సంతృప్తికరంగా అనులుజరుపబడలేదు.

సరియైన, సవ్యమైన పద్ధతికల నిద్య ఏబో నేషణరసి, దానిని రూపొందించడమే మా సరళోక్తి ధ్యేయంగా వుంటున్నది. అందువల్ల భారతప్రభుత్వం ఇప్పుడు ఈసందర్భంలో ప్రపంచంలోని ఇతర భాగాలకు చెందిన విద్యావేత్తల, శాస్త్రవేత్తల అనుభవాన్ని ఆలోచనను ఉపయోగించు కొనడానికి నిశ్చయించుకున్నది.

"ఇందుకుగాను సమితి విద్యా సాంస్కృతిక సంస్థ ముగ్గురు విద్యావేత్తల సహాయాన్ని భారత్‌కు సమకూర్చడానికి అంగీకరించింది. ఫ్రాన్సుదేశం విద్యావిభాగం ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ జీన్ ధావన్ సహాయాన్ని, ఇంకో రష్యా విద్యావేత్త, మరో జపాను విద్యావేత్త సహాయాన్ని సమకూర్చడానికి ఒప్పుకుంది."

ఈ కమిషన్‌లో ఈ క్రిందివారు వుంటారు: (1) డా. డి. ఎస్. కొఠారి (అధ్యక్షులు) (2) శ్రీ ఏ. ఆర్. దావూద్ (అంజుమన్—ఐ—ఇస్లాం ప్రధాన కార్యదర్శి, బొంబాయి) (3) శ్రీ హెచ్. ఎల్. ఎల్విస్ (లండన్ విశ్వవిద్యాలయం విద్యా వ్యవస్థ డైరెక్టరు) (4) శ్రీ ఆర్. ఏ. గోపాలస్వామి (మానవ శక్తి ప్రయోగ పరిశోధకవిద్య డైరెక్టరు, న్యూఢిల్లీ) (5) డా. వి. ఎస్. ఝా (కామన్‌వెల్త్ విద్యా విభాగం అనుసంధాయకసంస్థ మాజీ డైరెక్టరు) (6) శ్రీ పి, ఎస్. కిర్పాల్ (భారత ప్రభుత్వం విద్యా సలహాదారుడు) (7) ప్రొఫెసర్ ఎం. వి. మదుర్ (రాజస్థాన్ విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్రం ఆచార్యులు) (8) డా. బి. పి. పాల్ (భారత వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టరు, న్యూఢిల్లీ) (9) కుమారి ఎస్. పనాండికర్ (కర్ణాటక విశ్వవిద్యాలయం విద్యా విభాగం అధినేత) (10) ప్రొఫెసర్ రోజర్ రెవెల్ (కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం పరిశోధన విభాగం అధ్యక్షులు) (11) శ్రీ కె.జి. సైయిద్దీన్ (భారతప్రభుత్వానికి విద్యా విషయాలలో పూర్వం సలహాదారులుగా పనిచేసిన వారు) (12) డా. టి. సేన్ (జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం రెక్టార్) (13) శ్రీ జీన్ ధామన్.

14: 15 ఈ సభ్యుల పేర్లు ఇంకా సమితి విద్యా సాంస్కృతిక సంస్థ నిరికరించవలసివుంది,

(16) శ్రీ జె. పి. నాయక్ (గోఖేల్ ఇన్‌స్టిట్యూట్ పూనా) ఈ యన ఈ సంస్థానికి కార్యదర్శిగా గూడా పనిచేస్తారు.

ఈ కమిషన్‌కు సలహాదార్లు: (1) సర్ ఎరిక్ఆష్బీ—మాస్టర్—కేర్‌కాలేజ్—కేంబ్రిడ్జి (2) ప్రొఫెసర్ పి. ఎం. ఎస్. బ్లాకెట్—ఫీజిక్సు ప్రొఫెసరు—ఇంపీరియల్ కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ—లండన్. (3) సర్ విల్లిస్ జాక్సన్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసరు—ఇంపీరియల్ కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లండన్. (4) ప్రొఫెసర్ ఫ్రెడరిక్ సెయిట్జ్ అమెరికా జాతీయ విజ్ఞానశాస్త్ర అకాడమీ అధ్యక్షులు—వాషింగ్టన్.

భారతదేశం బొగ్గు: పాకిస్తానీ బియ్యం

రావల్పిండి, జూలై 16:

పాకిస్తాన్ బియ్యానికిబదులు భారతదేశం బొగ్గు, ఇంకా ఇతరమైన సరుకులు సప్లయి చేసే పరటా వ్యాపారపు ఏర్పాట్లపై మంత్రనాలు ఒకస్థాయికి వచ్చినట్లు భారత ప్రతినిధి వర్గం తాలూకువారు నిన్న ఇచ్చట వెల్లడి చేశారు.

ఈ సందర్భ లో ఉభయదేశాలమధ్య ఫలాల పరటాకుగూడా మంతనాలు జరుగుతున్నట్లు వీరు పేర్కొంటున్నారు.

భారతదేశానికి ఎక్షటన్నుల జోషి, కాంగ్రెస్ బియ్యం ఇవ్వడానికి పాకిస్తాన్ ముందు వస్తే పడిందిగాని, ఆతర్వాత ధరలు 75 వేల టన్నులకు దిగజారింది.

ఈ బియ్యానికిఁదులు భారతదేశం పాకిస్తాన్‌కు సమకూర్చే సరుకులలో బొగ్గు ప్రధానమైంది. ఇదిగాక రైల్వే పరికరాలను గూడా ఇప్పుడు భారత్ పాకిస్తాన్‌కు సమకూర్చవచ్చు.

ఈ మంతనాలలో పాల్గొంటున్న భారత ప్రతినిధివర్గానికి ఆ భారత ఆర్థికశాఖ జాయింట్ కార్యదర్శి శ్రీ పై. టి. షా నాయకత్వం వహిస్తున్నారు. పాకిస్తానీ ప్రతినిధి వర్గంలో పాక్ వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ కుర్షిద్, వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ అస్లాంలు వున్నారు.

స్త్రీ పురుషులభిన్నప్రవృత్తులకు అనుగుణమైన విద్యావిధానం

కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం సూచన

మదరాసు, జూలై 16: స్త్రీ పురుషులు కలిసి కృషి చేయటానికి సమిష్టి కార్యక్రమం ఒకటే అవసరమే అయినా, కొన్ని ప్రత్యేక కార్యకలాపాలను నిర్వర్తించటానికి వారు ఉభయులు విభిన్నంగా తగివున్నారని, కాబట్టి స్త్రీ పురుషుల విద్యా విధానాల ముఖ్య ఒక విధమైన వ్యత్యాసం నిధిగా ఉండవలసిన అగత్యం కనిపిస్తున్నదని కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న సాయంత్రం స్త్రీవేదీ కళాశాల స్వర్ణోత్సవాల సందర్భంలో అభినందన గ్రంథాన్ని విడుదలచేస్తూ, వీరదం చేశారు. తన సత్యాన్ని గమనిస్తూ, స్త్రీ విద్యయొక్క ఆదర్శాన్ని విస్మరించగల ప్రమాదముందని మంత్రి హెచ్చరించారు.

స్త్రీ పురుషులు సమానమని అన్నప్పుడు వారి పాలికలు గూడా ఒకే విధమైన అర్థం కాదన్నారు.

స్త్రీలు ఇప్పుడు ఏవిధ రంగాల్లోనూ బారాబాటుగా ప్రవేశిస్తున్నందువల్ల, ముందు ముందు వారు గృహ విషయాలపట్ల తగినంత శ్రద్ధ వహించగల సావకాశం లభించక పోవచ్చునని, కాబట్టి, పురుషులకు గృహశాస్త్రాన్ని బోధించవలసిన అవసరం ఏర్పడవచ్చునని, మదరాసు విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుడు డా. ఏ. లక్ష్మణస్వామి మొదలియార్ చలోక్తిగా చేసిన సూచనను ప్రస్తావించి, స్త్రీల అమృత హస్తాలతో వండిన శాక పాకాలకు పురుషులు ఇంకా చాలకాలం వరకు నవి చూడగల అదృష్టానికి నోచుకుంటారనే ఆశిస్తున్నారని శ్రీ సుబ్రహ్మణ్యం వ్యక్తం చేశారు.

ఆహార రంగంలోని చిక్కులను ఉదహరిస్తూ, ఆయన ఇంకా ఈవిధంగా చెప్పారు: "మనకు లభ్యమైనదానిని సమర్థంగా వినియోగం చేసుకోవటంలో స్త్రీలు తమ పాత్రను నిర్వహించినప్పుడు ఈ చిక్కులను సులభంగా అధిగమించవచ్చు.

"ముఖ్యంగా దక్షిణాది ఆహారం విషయంలో నంటవాలను తయారు చేసే పద్ధతిలో బోలెడంత పదార్థం వ్యర్థం అవుతున్నది. ధనిక దేశాలు ఈ విధమైన దుబారాను తగ్గించుకొని సంపన్న దేశాలైనాయి. మనము అదేపనిగా దుబారా చేస్తు ఉన్నందువల్లనే మన దేశం ఆహారానికి కటకటలాడవలసి వస్తున్నది. "దుబారా యే ద్రవ్యం" అన్న సూక్తిని మనము విస్మరించకూడదు" అన్నారు.

కళాశాలల్లో బోధిస్తూన్న గృహశాస్త్రాలను లేబొరేటరీలకు మాత్రమే పరిమితం చేయకుండా గృహాలకు విస్తరింపజేసి ఆహార భ్యాసలలో మార్పులు తీసుకురావటానికి విద్యార్థినులు యత్నించాలని మంత్రి కోరారు. ఆహారాన్ని అతిగా వండటం లేదంటం మూలంగా అందులోని పోషకభాగం యావత్తూ వ్యర్థమై పోతున్నదనీ, ఈ అభ్యాసానికి స్వస్తి చెప్పాలనీ గూడా ఆయన సలహా ఇచ్చారు.

స్త్రీలు జాతీయ భూమికను నిర్వహించవలసి ఉన్నదని ఉద్బోధిస్తూ, పురుషులతో సమంగా స్త్రీలు గూడా శ్రమ చేయాలన్నారు. శ్రమ చేయటం హీనమని భావించే కొందరు విద్యావంతులైన స్త్రీల వైఖరిని కేంద్రమంత్రి విమర్శించారు. విద్యకు రెండు అంశాలు ఉన్నాయంటూ, వ్యక్తుల మేధా వికాసానికి దోహదం కలిగించేవి, శ్రమచేసి సరుకు ఉత్పత్తి చేయగల సాధన సంపత్తిని సమకూర్చేదిగా ఆయన వివరించారు.

● యా కార్యకలాపాలు సవ్యంగాను, సమర్థంగాను నిర్వహించినప్పుడే దేశం అభివృద్ధి చెందటానికి దోహదం ఏర్పడుతుందన్నారు.

కళాశాల ప్రధానాధ్యాపకురాలు మిస్ ఏ. ఆర్. ఇరావతి ఎథికులకు స్వాగతం చెప్పగా అనంతరం సభాధ్యక్షుడు మదరాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు అయిన డా. ఏ. ఎల్. ముదలియార్ ముక్తసరిగా మాట్లాడుతూ, గత అర్ధ శతాబ్దంగా మహిళా విద్యను స్త్రీమేరీ కళాశాల నిర్వహిస్తున్న కృషిని శ్లాఘించారు. రాష్ట్రంలోని 80 కళాశాలల్లోను 22 ప్రత్యేకంగా స్త్రీలచే నిర్వహింపబడుతున్నాయన్నారు. విశ్వ విద్యాలయంలోని ప్రతి విభాగంలోను స్త్రీల కిప్పుడు ప్రవేశం లభిస్తుందన్నారు.

కళాశాల వ్యవస్థాపక ప్రధానాధ్యాపకురాలు మిస్ డిలాహే "క్వీన్ మేరియన్స్"కు సందేశంయిస్తూ "లోక జ్ఞానము, సేవానిరతి, సమ్మిళిత, నిజాయితీలలో వ్యవహరించవలసినదిగా వారికి సలహా ఇచ్చారు.

కామరాజ్ ఆగమనం

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజు తన జన్మ దినోత్సవ కార్యక్రమాల మూలంగా కొంత ఆలస్యంగా ఈ సమావేశానికి హాజరైనారు. ఈ కళాశాల స్వర్ణోత్సవం జరుపుకుంటున్నందుకు అభినందిస్తూ, ముందు ముందు మరింత అభివృద్ధి సాధించగలదన్న విశ్వాసాన్ని సాధించగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

కళాశాల ప్రధానాధ్యాపకురాలు మిస్. ఇరావతి సందేశ సమర్పణచేస్తూ, స్వర్ణోత్సవాలు జయప్రదంగా ముగియటానికి సర్వవిధాలా తోడ్పడిన సంస్థలకు, వ్యక్తులకు కృతజ్ఞత తెలియజేశారు.

మికోయాన్‌కు రాష్ట్రపతి అభినందనలు

న్యూఢిల్లీ, జూలై 15: సోవియట్ అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ మికోయాన్‌ను అభినందిస్తూ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ వేడుక సందేశం పంపించారు. 'సుప్రీమ్ సోవియట్ ప్రెసీడియమ్' నూతన అధ్యక్షుడుగా మీరు ఎన్నికైనందుకు మేమంతా ఆనందిస్తున్నాము. మా అభినందనను, శుభాకాంక్షలను స్వీకరించండి" అని డా. రాధాకృష్ణన్ తమ సందేశంలో పేర్కొన్నారు.

ఢిల్లీలో కామరాజ్ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, జూలై 15: ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నేడిక్కడ శ్రీ కామరాజు 62 జన్మదినోత్సవం జరిగింది. శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ పరిపాలకుడుగా, పార్టీ అధ్యక్షుడుగా శ్రీ కామరాజు అత్యంత సమర్థులని, సామాన్య ప్రజల్లోని అయన అధ్యక్షులు దేశంలోని పరిస్థితులలో అన్నారు. ప్రజలు కాంగ్రెసును బలపరచి ప్రణాళిక విజయానికి దోహదమివ్వాలని కోరారు. శ్రీ ఎ. వి. అలగేశన్, శ్రీ అమర్‌సింగ్ విద్యాలంకార్, ప్రసంగిస్తూ శ్రీ కామరాజు రాజనీతి, కార్యదీక్షలను జోహారులర్పించారు.

మద్రాస్, జూలై 16: ఇక్కడికి 35 మైళ్లదూరంలోని వెలూర్ వద్ద రైలు పట్టాలమీద ఒక శవం కనబడింది. దగ్ధమైన వస్త్రాలపేరు కృష్ణ ఉర్పులని, పై స్థాయి ఉద్యోగులు అని తెలుస్తోంది. వయస్సు 50 సంవత్సరాలు వుంటాయి. నిన్న ఈయన హౌరా ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణంచేశాడు. రైళ్లోంచి క్రిందపడి వుంటాడని భావించబడుతోంది.

పెండరు నోటీసు

పులిచెర్ల పంచాయితీసమితి

31-7-64 తేది సాయంత్రము 4-00 గంటలవరకు పులిచెర్ల పంచాయితీ రిజిస్ట్రేడ్ పంట్రాక్టరులు పులిచెర్ల పంచాయితీసమితి బ్యాంకు డెపాజిట్ అఫీసులుగారివే, ఈక్రింద పేర్కొనబడిన పనికి సీలువేయబడిన పెండర్లు స్వీకరించబడును. రిజిస్ట్రేడు పంట్రాక్టరు కానివారు రూ. 25/- పులిచెర్ల సమితి పద్దుకు చెల్లించి, పెట్టారుజిల్లా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారిచే రిజిస్ట్రేషన్ తీయించుకొనవలెను. పెండర్లు అదేరోజు సాయంత్రము 4-15 గంటలకు తెరవబడును. యిస్టిమేటు పెడ్యూల్సు పెండరు దాఖలు పెంటు ఫారములు ఆఫీసువనివేయు కాలములోనూ రూ. 1-00 చెల్లారుజిల్లా ట్రెజరీ ఆఫీసులో, పులిచెర్ల పంచాయితీసమితి బ్యాంకులో ఫండుపట్టుకు చెల్లించి తీసుకొనవచ్చును. పెండరు దాఖలు చెల్లించిన తేదీ 20-7-64 నుండి 31-7-64 తేదీల వరకు ఆఫీసువనివేయుకాలములో లభ్యమవుతాయి.

పనియొక్క పేరు: (1) అడిషనల్ ఆఫీసు బిల్డింగు పంచాయితీసమితి, పులిచెర్ల.

ఎస్టిమేటు మొత్తము: రూ. 30,000

ధరావత్తు చెల్లించవలసినమొత్తం రు. 750

పనికి నిర్ణయించిన కాలపరిమితి: 9 నెలలు

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు,
పంచాయితీసమితి, పులిచెర్ల.

శ్రీ కామరాజ్ జన్మదినోత్సవ నిర్వాహకసంఘము

కార్యక్రమము

18-7-64 శనివారం

సా॥ 6 గంటలకు: మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం అధ్యక్షతన "సత్యమూర్తి భవన్", 54, జనరల్ పాటర్స్ రోడ్డు, మద్రాసు-2 నందు గోష్ఠి తుది సమావేశము, వీడ్కోలు ప్రసంగము.

— టి. ఎస్. పి. పి.

జిల్లా పరిషత్, కర్నూలు

చిట్ టెండరు నో

సంప్రదాయానుగుణమైన సామ్యవాద సమాజస్థాపన

'ప్రజాస్వామ్య సోషలిజం' గోష్ఠి ప్రారంభిస్తూ జయప్రకాశ్ నారాయణ సలహా

మద్రాస్, జులై 17 : మన సంప్రదాయానికి అనుగుణముగా సామ్యవాదవ్యవస్థ స్థాపనలో పరిష్కారం గాకుండావున్న సమస్యలకు సమాధానము సాధించాలనీ, కాంగ్రెస్ లాంటిసంస్థ నూతన మార్గము త్రొక్కిందిగనుక కొన్ని సమస్యలకు సమాధానము లభించవచ్చునీ సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆశించారు.

విన్నపాంయంత్రం 'సత్యమూరి భవన్'లో శ్రీ కామరాజ 62 వ జన్మదినోత్సవం సందర్భమున తమిళనాడుకాంగ్రెసు 'ప్రజాస్వామ్య సామ్యవాదము'పై ఏర్పాటుచేసినగోష్ఠిని ప్రారంభిస్తూ ప్రజలకు పరిపాలనలో ఎక్కువ ప్రాతినిధ్యము లభించాలంటే గ్రామస్వరాజ్యస్థాపన జరగాలనీ, జాతీయీకరణచే సామ్యవాదం గా భావించరాదని శ్రీ జయప్రకాశ్ చెప్పారు.

గోష్ఠికి ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం అధ్యక్షతవహించారు: శ్రీ వి. ఆర్. రాధాకృష్ణ స్వాగతము చెప్పి శ్రీ జయప్రకాశ్‌ను సభికులకు పరిచయంచేశారు.

అధ్యక్షోపన్యాసంలో శ్రీ భక్తవత్సలం ఇలా చెప్పారు: "మన నాయకుడు శ్రీ కామరాజ జన్మదినోత్సవం సందర్భమున ఈగోష్ఠి ఏర్పాటుఅయింది. సోషలిజం స్థాపన వారి లక్ష్యం. ఆగస్టు 15 న స్వాతంత్రదినము, జనవరి 26 రిపబ్లిక్‌దినములాగా శ్రీ కామరాజ పుట్టిన జులై 15 ప్రజాస్వామ్య సామ్యవాదదినము కాగలదని ఆశిస్తున్నాము. సోషలిజం గూర్చి మాట్లాడటం తేలికే. ఎవరూ కాదనే సిద్ధాంతము కాదు అది. కాంగ్రెసు ఆవడిలో సామ్యవాదమును లక్ష్యంగా స్వీకరించింది. భువనేశ్వర్‌లోగూడా కొంతమంది సంపూర్ణంగా జాతీయకరణను కోరారు. జాతీయకరణయే సోషలిజంకాదు. స్వేచ్ఛావ్యాపారము, జాతీయకరణల సమన్వయం జరిగేవిధానము ఆలోచించాలి. గాంధీజీ చెప్పినట్లు ధనవంతులు తమ సంపదకు ధర్మకర్తలుగా వ్యవహరించాలి. పారిశ్రామికులకు తాము సంఘానికి, ప్రభుత్వానికి నిర్వహించవలసిన బాధ్యతలను నిర్లక్ష్యం చేయవచ్చును. అప్పుడు జాతీయకరణ సమస్యకాదు. ఈపని శాసనముద్వారాకూడా చేయవచ్చును.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీకామరాజ మాట్లాడుతూ ప్రభుత్వంకు సామ్యవాద సిద్ధాంతములో విశ్వాసము వుండాలని, వాగ్దానాలను అమలుజరుపకపోతే సంస్థ ఎదం ప్రజలకు నమ్మకము పోతుందని అన్నారు. అందువలన సంస్కరణలను వెంటనే అమలుజరపాలనికోరారు.

శ్రీ కామరాజ ఇలా చెప్పారు: "ఈనాడు అనేకరకాల సోషలిజంయిచున్నాయి. ఇల్లాంటి గోష్ఠులవల్ల వివిధ రకాలను పరిశీలించే అవకాశము లభిస్తుంది. ఏడ్డైనా దేశము పరిస్థితులకు, సాంప్రదాయానికి అనుగుణముగావుండాలి. సోషలిజమును ఎవరు కాదనరు. అసమానత్వము కొనసాగినని ఎవరూ కోరరు. కాని సంస్కరణలను తీసుకొని రాదలచినప్పుడు వర్తమాన వ్యవస్థలో లాభము పొందేవారు అచేక ఆటంకాలు కల్పిస్తారు. వానిని నమైక్యత ద్వారా త్రోసివేయాలి. కోట్లకొలది ప్రజల జీవన ప్రమాణమును పెంపొందించడము సులభమైనకార్యము కాదు. 30 సంవత్సరాల క్రిందట కాంగ్రెసు 'సోషలిజం'ను లక్ష్యంగా స్వీకరించింది. శ్రీ జయప్రకాశ్, తదితరులు అందుకు కృషిచేశారు. కాన్పి అనుకూలాలవల్ల వారు ఈనాడు కాంగ్రెసును విడిచివెళ్లారు. స్వాతంత్ర్యమువచ్చిన తరువాత శ్రీ నెహ్రూ సోషలిజము స్థాపనకు పాటుపడ్డారు." అన్నారు.

వారికి నేను చెప్పాను.

నెహ్రూ మరణానంతరము అనేకమందిలో దేశము ఏమి అవుతుందోనని భీతి కల్గింది. ప్రజాస్వామ్యం అంటూ జపముచేస్తే చాలదు. ఈ నాడు ప్రజాస్వామ్యం అనేమాట దుర్వినియోగమై నంతగా మరెమాట కాలేదు. ఇచ్చంవచ్చినవారిని ఎన్నుకొనడమే ప్రజాస్వామ్యంకాదు. గాంధీజీ ఊహించిన ప్రజాస్వామ్యం అదికాదు. ప్రజలకు ప్రభుత్వ నిర్వహణలో ఎక్కువ ప్రాతినిధ్యము వుండాలి. అందులు రిందికి సోవాలి. అది గ్రామస్వరాజ్యములోనే సాధ్యమౌతుంది. అచేకసంస్థలుగా ఏంచాయతీ పరిపాలనవున్నా మనకు ధైర్యము చిక్కలేదు. 'పరిపాలనదక్కునగావున్నది. ఉత్తమ ప్రభుత్వము' అవుతుంది. నేడు ప్రపంచములో అధికారకేంద్రీకరణ ఎక్కువగావుంది. శాస్త్రవిజ్ఞానాభివృద్ధివల్ల సమస్యలు మరికొంత క్లిష్టమయ్యాయి. శాస్త్రవిజ్ఞానములో విమంచివి గ్రహించి మన సమస్యలను పరిష్కరించుకొనుటకు యత్నించాలి. ఈనాడు ప్రజాస్వామ్యంపై కంట్రోలు ఎక్కువ అవుతోంది. సంక్షేమకార్యక్రమాలన్నీ ప్రజాసంస్థద్వారా జరుగవచ్చును.

దేశము నేడు సందిగ్ధావస్థలోవుంది. అధికారనికేంద్రీకరణ, కేంద్రీకరణ మార్గాలలో ఏ మార్గము త్రొక్కాలో ఆలోచించాలి. భువనేశ్వర్ తీర్మానములో కొత్త ఏమీలేదు. అంతకు పూర్వము నుండి చెపుతున్న విషయాలే చెప్పారు. కామరాజ హయాంలో అవి ఆచరణలోకి రాగలవని ఆశిస్తున్నాను. భూమిసంస్కరణలు వున్నాయి. అవి ఏనాడో పూర్తిగావలసింది. ఆచరణలో విలంబనము జరుగుతోంది. కాంగ్రెసు సిద్ధాంతాలను అమలు జరిపించవలసిన బాధ్యత ముందు ఆ సంస్థపైనవుంది. కవిసి గరిష్టవేతనాల మధ్య తేడాను తగ్గించాలని 1945 నుండి చెపుతున్నారు. కాని ఏమీ జరుగలేదు. ఆచరణయే కాంగ్రెసుకు పెద్దసమస్య అయింది."

జాతీయకరణగూర్చి మాట్లాడుతూ శ్రీ జయప్రకాశ్ ఇలా అన్నారు: "భువనేశ్వర్‌లోగూడా కొంతమంది సంపూర్ణంగా జాతీయకరణను కోరారు. జాతీయకరణయే సోషలిజంకాదు. స్వేచ్ఛావ్యాపారము, జాతీయకరణల సమన్వయం జరిగేవిధానము ఆలోచించాలి. గాంధీజీ చెప్పినట్లు ధనవంతులు తమ సంపదకు ధర్మకర్తలుగా వ్యవహరించాలి. పారిశ్రామికులకు తాము సంఘానికి, ప్రభుత్వానికి నిర్వహించవలసిన బాధ్యతలను నిర్లక్ష్యంచవచ్చును. అప్పుడు జాతీయకరణ సమస్యకాదు. ఈపని శాసనముద్వారాకూడా చేయవచ్చును.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీకామరాజ మాట్లాడుతూ ప్రభుత్వంకు సామ్యవాద సిద్ధాంతములో విశ్వాసము వుండాలని, వాగ్దానాలను అమలుజరుపకపోతే సంస్థ ఎదం ప్రజలకు నమ్మకము పోతుందని అన్నారు. అందువలన సంస్కరణలను వెంటనే అమలుజరపాలనికోరారు.

శ్రీ కామరాజ ఇలా చెప్పారు: "ఈనాడు అనేకరకాల సోషలిజంయిచున్నాయి. ఇల్లాంటి గోష్ఠులవల్ల వివిధ రకాలను పరిశీలించే అవకాశము లభిస్తుంది. ఏడ్డైనా దేశము పరిస్థితులకు, సాంప్రదాయానికి అనుగుణముగావుండాలి. సోషలిజమును ఎవరు కాదనరు. అసమానత్వము కొనసాగినని ఎవరూ కోరరు. కాని సంస్కరణలను తీసుకొని రాదలచినప్పుడు వర్తమాన వ్యవస్థలో లాభము పొందేవారు అచేక ఆటంకాలు కల్పిస్తారు. వానిని నమైక్యత ద్వారా త్రోసివేయాలి. కోట్లకొలది ప్రజల జీవన ప్రమాణమును పెంపొందించడము సులభమైనకార్యము కాదు. 30 సంవత్సరాల క్రిందట కాంగ్రెసు 'సోషలిజం'ను లక్ష్యంగా స్వీకరించింది. శ్రీ జయప్రకాశ్, తదితరులు అందుకు కృషిచేశారు. కాన్పి అనుకూలాలవల్ల వారు ఈనాడు కాంగ్రెసును విడిచివెళ్లారు. స్వాతంత్ర్యమువచ్చిన తరువాత శ్రీ నెహ్రూ సోషలిజము స్థాపనకు పాటుపడ్డారు." అన్నారు.

ఐక్యఅరబ్ రిపబ్లిక్ గవర్నర్ల ప్రతినిధివర్గం సభ్యులు ఈనెల 13-వ తేదీ న్యూఢిల్లీలో భారత దేశీయాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాను కలుసుకున్నప్పటి చిత్రం.

ప్రభుత్వ భవనం జప్తు

కలకత్తా, జులై 15: పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంనుండి రావలసినది. 141814.18 లను రాబట్టే నిమిత్తం, భూమి స్వాధీనానికి సంబంధించిన ప్రత్యేకన్యాయాధికారి ఉత్తర్వు ప్రకారం, ఆలీపూర్‌లో వ. బెంగాల్ ప్రభుత్వానికి చెందిన ఐదు అంతస్థుల "ఆండర్సన్" భవనాన్ని జప్తుచేశారు.

అడ్వొకేట్ హరీన్ ఛటర్జీ కలకత్తా బారిస్టర్ తనతండ్రి కీ. శ. మైమన్ సింగ్ మహారాజా ఎస్టేట్ రిసీవర్ అయిన శ్రీ ఎన్. కె. ఆచార్య తరఫున దాఖలు చేసిన దావాలను పురస్కరించుకుని న్యాయాధిపతి డిక్రీలను జారీచేశారు.

ఒక దావాలో ప్రభుత్వం ఇవ్వతేలిన మొత్తం 5854-18 వడ్డీ 440-22. మరొక దావాలో ఇవ్వతేలిన మొత్తం 82051.35 వడ్డీ 780.42 కలకత్తా దక్షిణ శివారులోని జడావూర్ ప్రాంతంలో రెండుస్థలాల విషయంలో ఈ మొత్తంను ప్రభుత్వం ఇవ్వాలంటూ ఇదివరలో న్యాయాధిపతి డిక్రీ ఇచ్చి ఉన్నారు. నోటీసులు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు చెల్లించలేదని, ఆండర్సన్ భవనాన్ని జప్తుచేసి, తమకు రావలసిన మొత్తం వసూలు కోసం విక్రయించగలందులకు ఉత్తర్వు జారీచేయాలని ఆచార్య తరఫున న్యాయాధికారిని కోరడం జరిగింది.

స్వర్గీయ నెహ్రూకు జోహార్లు

మద్రాస్ శాసనసభ సమావేశం వాయిదా

మద్రాస్, జులై 16: వండిట్ జవహర్‌లాల్ అస్వస్థతయనికి సంతాపముతెలుపుతూ తీర్మానమునకు మద్రాస్ శాసనసభ సంతాపసూచకముగా వాయిదావేయబడింది.

సభాపతి శ్రీ చల్లపాండ్యన్ అధ్యక్షస్థానములో వున్నారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం శాసనసభకువచ్చి సంతాప తీర్మానమును ప్రతిపాదించారు. శ్రీ నెహ్రూ సేవను, గుణగణాలను కీర్తించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ నెడుంచెజియన్ (డి, యం. కె.), సా. గణేశన్ (స్వ. పా.), కల్యాణసుందరం (కమ్యూనిస్టు), నల్లశివం (సోషలిస్టు) శ్రీ నెహ్రూ సేవను అభినందిస్తూ మాట్లాడారు.

సభాపతి సభ్యుల భావాలతో ఏకీభవిస్తూ మాట్లాడారు. ఆరువాత సభాకార్యక్రమాన్ని వాటికి వాయిదావేశారు.

రైతులకు ఋణాలు: 1½ కోట్లు కేటాయింపు

ప్రభుత్వ యోచన: పంపుసెట్లు, మోటర్లకై కోటి మంజూరు: ముఖ్యమంత్రి వివరణ

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జూలై 15: రైతులకు ఋణాలు యిచ్చే నిమిత్తము రు 1.5 కోట్లు కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వము ఆలోచిస్తున్నది. పంపుసెట్లు, మోటార్లు యిచ్చేందుకుగాను రు 1 కోటి ప్రభుత్వం మంజూరు చేసిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ వెల్లడించారు.

అసమంజసమైన విమర్శలకు దిగక, నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తూ, ప్రజాస్వామ్య విజయానికి సహకరించవలసిందిగా ముఖ్యమంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గుంటూరుజిల్లా పరిషత్ నూతన భవనాలకు— 'ప్రకాశం భవనాని'కి— ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇంకా ఇలా అన్నారు:

"1946 లో 'ఫిర్కా అభివృద్ధి పథకం' అన్న పేరుతో పంచాయతీ రాజ్ కు పునాది వేసిన అప్పటి మ్యూనిసిపల్ శ్రీ ప్రకాశంగారి పేరు ఈ భవనానికి పెట్టడం సముచితము. ప్రజలు అసమంజసమైన విమర్శలకు దిగరాదు. నిర్మాణాత్మకమైన సూచనలు చెయ్యాలి. ఒక్కొక్క బ్లాకులో రెండు రోజులు గడపవలసిందిగా కలెక్టర్లకు ప్రతి గ్రామంలో ఒక రోజు గడపవలసిందిగా డివ్యూటీ కలెక్టరుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రజలను ఆర్థము చేసుకోడానికి, వారి కష్టనష్టాలను తెలుసుకోడానికి ప్రతి జిల్లాలో ఒక వారం గడిపేందుకు మంత్రులు తలచారు.

ఉత్పత్తి ఖర్చును పరిగణించాలనీ, ఆ తరువాత వినియోగదారులు చెల్లించవలసిన ధరలను నిర్ణయించాలనీ, ఇలా నిర్ణయించడములో వ్యాపారులకు కొద్దిపాటి లాభముండేట్లు చూడాలని ఇటీవల జరిగిన ముఖ్యమంత్రులు సమావేశంలో సూచించారు.

రైతులకు పంపుసెట్లు, మోటార్లు ఇచ్చేందుకై కేటాయించిన కోటి రూపాయలలో రు 40 లక్షలు విడుదల చేయడమైనది.

పరిపాలనా వికేంద్రీకరణ ఫలితంగా సాలీనా అనావృత ఖర్చు క్రింద రు 2.5 కోట్లు, అవృత ఖర్చు క్రింద రు 50 లక్షలు రాష్ట్ర ప్రభుత్వానికి మిగులుతున్నది. ఈ డబ్బును అభివృద్ధి కార్యకలాపాలకు గాను వినియోగించుకోవచ్చు.

కాల్వలు త్రవ్వించే నిమిత్తము, తదితర పనుల కోసము నాగార్జునసాగర్‌కు గాను రు 13 కోట్లు మంజూరు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వము కోరింది."

ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర ఆర్థిక మంత్రి ఢా. చెన్నారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో 47 శాతం పంచాయతీలకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరుపుకున్నందుకు ప్రజలను అభినందించారు. పాత భవనాన్ని ప్రభుత్వానికిచ్చినందుకు గాను అడిగిన పరిహారాన్ని మంజూరు చేస్తానని ఆర్థిక మంత్రి హామీ ఇచ్చారు.

మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య మాట్లాడుతూ, గుంటూరు జిల్లాకు 'కాసు వారి కుటుంబము' చేసిన సేవలను ప్రశంసించారు. అంతకు ముందు జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి స్వాగతం చెబుతూ, రు 7 లక్షలు విలువ చేసే పాత జిల్లా భవనాలను ప్రభుత్వము ఏలాటి పరిహారము చెల్లించకుండానే తీసుకున్నదన్నారు. ఇతర జిల్లాల విషయంలో వలెనే రు 3 లక్షలు అనవు గ్రాంటును మంజూరు చేయవలసిందిగాను, ప్రస్తుతమున్న భవనం క్రింద భాగంను అతిథిగృహంగా మార్చేందుకు రు 25 వేలు, గ్రామీణ నీటి సరఫరా పథకాలకు గాను తగిన నిధులను మంజూరు చేయవలసిందిగాను కలెక్టరు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ కె. వెంగళరెడ్డి మాట్లాడుతూ, శిస్తు, బకాయిల వసూలు పట్ల పంచాయతీలు కూడా శ్రద్ధవహించి, అందుకు తోడ్పడేటట్లుగా వసూలైన రెవెన్యూలో ఎక్కువ భాగం మొత్తమును ఆయా గ్రామాలలో అభివృద్ధి కార్యకలాపాల నిమిత్తము ఆయా పంచాయతీలకు కేటాయించాలని సూచించారు.

సమాజవికాస కార్యక్రమ ప్రారంభోత్సవం

స్థానిక వైద్య కళాశాల వద్ద నేటి మధ్యాహ్నం రోటరీ క్లబ్‌వారి 'సమాజ వికాస కార్యక్రమానికి' ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ, ప్రజాస్వామ్యం విజయవంతమవడానికి సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"రాష్ట్రీయమైన దేశంలో సత్సంప్రదాయాలను నెలకొల్పాలి. విచ్ఛిన్నకరధోరణులు ప్రోత్సహించబడకుండా చూడాలి. విచ్ఛన్నకర రణులు సమాజానికే గాకుండా అందుకు సంబంధించిన వ్యక్తులకు కూడా హానికరములు.

ప్రకాశం లాంటి రివాల్ పోల్చుకో తగినంత మనిషిని కాక పోయినప్పటికీ, ప్రజాసంక్షేమానికై వ్యాయంగా, సక్రమంగా పరిపాలన జరిగేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను."

శ్రీ ఎ. వాసుదేవరావు మంత్రులకు స్వాగతం చెబుతూ, భారత్‌లోని పారిశ్రామిక పటాలంలో ఒకటిగా గుంటూరును చెయ్యవలసిందిగాను, పరిశ్రమల స్థాపనలో గుంటూరుకు ప్రాధాన్యత ఇవ్వవలసిందిగాను ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. కాన్వెంట్ వద్ద ప్రయాణికుల షెడ్డును నిర్మించదలచినట్లు చెప్పారు.

కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు మాట్లాడుతూ, రిజర్వు బ్యాంకు డైరెక్టరుగా నియమితులైన శ్రీ మద్ది సుదర్శనంను అభినందించారు.

కుమారి ఎస్. ఆర్. లక్ష్మి స్వాగత గీతం పాడారు. శ్రీ కామోజిరావు వందన సమర్పణ చేశారు.

50 మంది పంచాయతీ అధ్యక్షులు కాంగ్రెస్‌లో చేరిక

కామరాజ్ జన్మదినోత్సవ సందర్భంలో చిత్తూరుజిల్లా స్వతంత్రపార్టీ సభ్యుల నిర్ణయం

చిత్తూరు, జూలై 15: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్ 62 వ జన్మదినోత్సవం సందర్భంగా, చిత్తూరు పంచాయతీ సమితికి చెందిన 50 పంచాయతీ బోర్డుల అధ్యక్షులు నేడు కాంగ్రెసులో చేరారు. శ్రీ కామరాజ్‌కు ఆయురారోగ్య ఐశ్వర్యములు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వీరంతా ఇంతవరకు స్వతంత్రపార్టీ సభ్యులుగా వుండినారు.

కాంగ్రెసుపార్టీలో చేరిన పంచాయతీబోర్డు అధ్యక్షుల పేర్లు: శీయుతులు సి. శ్రీనివాసులునాయుడు (సమితి అధ్యక్షుడు), సి. చెంగారెడి, కె. రామచంద్రారెడ్డి, సి. కన్నయ్యనాయుడు, సి. టి. రామచంద్రారెడ్డి, సి. జయరత్నంరెడ్డి, ఎం. చెంగల్‌రెడ్డి, బి. లక్ష్మణనాయుడు, కె. ఐరుచ్చస్వామి, డి. క్రిష్ణప్ప, జి. క్రిష్ణనాయుడు, సి. వేణుగోపాల్‌రెడ్డి, కె. రంగప్పనాయుడు, జి. క్రిష్ణారెడ్డి, ఎం. వీరాస్వామి, కె. రంగారెడ్డి, కె. వెంగమనాయుడు, ఎ. పొరసమినాయుడు, ఎ. కుప్పనాయుడు, డి. లింగారెడ్డి, జి. ఎం. క్రిష్ణారెడ్డి, బి. సుబ్బారెడి ఎన్. గోవిందు నాయుడు, జి. ఎం. నరసింహులు, డి. పి. మునిరత్నంనాయుడు, వి. నారాయణస్వామి, ఎం. రామిరెడ్డి, జి. కుప్పస్వామి, వరదయ్యనాయుడు, ఎన్. చంద్రయ్యనాయుడు, డి. వంగత్రాయనాయుడు, పి. కన్నప్పరెడ్డి, కె. క్రిష్ణమనాయుడు, ఎ. సి. మునిరత్నంరెడ్డి, ఎన్. మొగిలినాయుడు, ఎన్. రంగారెడ్డి, కే. దొరస్వామినాయుడు, కె. గోపాల్ రెడ్డి, కె. క్రిష్ణారెడ్డి, నారప్పనాయుడు, బి. మునిరత్నం, కె. చెంగమనాయుడు, వి. క్రిష్ణమనాయుడు, అప్పదొరనాయుడు, సి. రామచంద్ర నాయుడు, జి. వెంకటస్వామి నాయుడు, ఆర్. ఎన్. క్రిష్ణయ్య నాయుడు, దొరైరాజు, వి. ఎం. క్రిష్ణారెడ్డి, సర్రా మునుసామి నాయుడు.

వీరంతా కాంగ్రెసు పార్టీలోచేరిన సందర్భంగా యిక్కడ జిల్లా కాంగ్రెసు సంఘం ఆధ్వర్యమున 'రంగనాథ కాంగ్రెసు భవన్'లో నేటి సాయంత్రం సభ జరిగినది. శ్రీ పి. ధన్నపరెడ్డి సభ ప్రారంభించారు. జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ డి. ఆంజనేయులు నాయుడు, సర్వశ్రీ పి. శ్రీనివాసులు నాయుడు, చెంగారెడ్డి ఎన్. విశ్వనాథం, పి. టి. రామచంద్రారెడ్డిగార్లు మాట్లాడారు. శ్రీ జి. రామచంద్రనాయుడు వందనసమర్పణ చేశారు. (ఒ. వి.)

విద్యుత్ ప్రాజెక్టులపై కేంద్రం ఆధిపత్యం

ప్రణాళికాసంఘం పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 14: దేశంలో విద్యుదుత్పత్తికి సంబంధించిన బాధ్యతలను అధికంగా కేంద్రం చేపట్టేవిధముగా ప్రణాళికాసంఘం సవివరంగాఆలోచించబోతున్నట్లు తెలుస్తున్నది.

విద్యుత్ ప్రాజెక్టులను కేంద్రం నిర్వహించాలనడానికి రెండు ఉపపత్తులు చూపబడుతున్నాయి.

(1) ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి ఖర్చు ఎక్కువ అవుతుంది. రాష్ట్రప్రభుత్వాలు తమ ఖర్చునుభరించడం అంత తేలికకాదు. ఇదిమూలంగా రాష్ట్రాలప్రణాళికలో వంకలు వస్తున్నాయి.

(2) కేంద్రానికి రాష్ట్రాలు అధికంగా లోబడివుండటాన్ని చూడగా, ఈ విద్యుత్ ప్రాజెక్టులను కొన్నింటిని కేంద్రం నిర్వహించడమే యోగ్యంగా కన్పిస్తున్నది.

విద్యుత్పత్తి మార్గాలను సమీకరించడం నిర్వహణలో సామర్థ్యము ఖర్చులో పొదుపు సాధ్యమై రాగలవు గనుక, ఈవిషయంలో విధానసంబంధమైన నిర్ణయం చెయ్యడం యోగ్యమని ప్రణాళికా సంఘం భావిస్తున్నది.

అమెరికా విమానం కూల్చివేత

హాంకాంగ్, జులై 16: బాన్‌దాన్‌లోని గేట్‌లావో విమాన నిర్వాహకుడు శతఘ్నిదళం నిప్పులతోజున అమెరికుచెందిన టి 28 ఫైటర్ బాంబర్ విమానాన్ని కూల్చివేసినట్లు ఆదివారం ఇక్కడి విలేకరులకు తెలిపారు. ఆటువంటి సంఘటన ఇప్పుడు చైనాలో సాధ్యంగాదని, అదే మన సాంప్రదాయము సంస్కృతి విశిష్టతయనినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

యుద్ధవిరమణ హద్దుల్లో పాకిస్తాన్ అతిక్రమణలు

రెండు సందర్భాలలో పాక్ తప్పిదం: సమితి పరిశీలకుని తీర్పు

న్యూఢిల్లీ, జులై 16: ఇటీవల కాశ్మీర్ యుద్ధవిరమణ సరిహద్దుల్లో జరిగిన రెండు సంఘటనలలో పాకిస్తాన్ ఆ యుద్ధవిరమణ సరిహద్దులను అతిక్రమించినట్లు సమితి ప్రధాన సైనిక పరిశీలకుడు తేల్చినట్లు తెలియవస్తున్నది.

జూన్ 11 న ఒక పాకిస్తానీ సైనికుడు, సాయుధులైన ఇద్దరు పాకిస్తాన్‌లతో సహా పారవేషాలలో జాబ్ ప్రాంతంలో ఆఖ్నూర్ రంగం దగ్గర సరిహద్దులు అతిక్రమించి వచ్చి భారత్ పోలీసు గస్తీదళంపై కాల్పులు సాగించడం జరిగింది. ఆ తర్వాత తిరిగి అదే ప్రాంతంలో పాకిస్తానిలు అనవసరంగా మరుతుపాకులతో కాల్పులు సాగించారు. ఈ సంఘర్షంలో పాకిస్తానీలు 450 రవుండ్లు కాల్చారు.

భారతదేశం ఈ సంఘటనలను గురించి సమితి పరిశీలకులకు ఫిర్యాదుచేసింది. వారు పాకిస్తాన్ తప్పుచేసినట్లు ఇప్పుడు తేల్చారు.

రెండవ సంఘటన జూన్ 21 వ జరిగింది. పాకిస్తానీ బలాలు ఒక బంకెరి తాపాత్తులో యుద్ధవిరమణ సరిహద్దును అతిక్రమించి భారత్ నాకీపై అలోజన కాల్పులు సాగించారు. ఈ సందర్భంలో పాకిస్తానీలు చేతి బాంబులు ఉపయోగించారు. భారత్ సైనికులు ఎదురుకాల్పులు సాగించగా ఒక పాకిస్తానీ హతంకావడం జరిగింది. ఇక్కడగూడా పాకిస్తాన్ యుద్ధ విరమణశేణిని అతిక్రమించినట్లు సమితి పరిశీలకులు తేల్చారు.

సమితి ఈవిధంగా తేల్చివున్నా పాకిస్తానీలు సరిహద్దు మీదుగా తమదాడులను మానలేదు. సరిహద్దులలో ఉద్రేకాన్ని రెచ్చకొట్టే చర్యలు జరుపుతూనే వున్నారు.

ఈ సందర్భాలతో నట్టుబడిన సమస్యల వలన తెలుస్తున్నదాన్ని బట్టి ఈ దాడులను గెరిల్లా యుద్ధంలో శిక్షణపొందిన పాకిస్తానీ రజాకార్లు సాగిస్తున్నట్లు విశదం అవుతున్నది.

కాశ్మీర్‌లో ప్రజలలో భీతావహం కల్గిస్తుంటే యదానికి పాకిస్తాన్ ఈ చెరు దాడులు సాగిస్తున్నట్లు భావించబడుతున్నది. అయితే ఇందువల్ల వారికి లాభమేమీ కల్గినట్లు కన్పించడంలేదు.

టర్కీ-ఇరాక్-పాక్ అధినాయక సభ

ఆశయాలపై ఖుటో వివరణ

కరాచీ, జులై 14: టర్కీ, ఇరాక్, పాకిస్తాన్ అధినాయక సమావేశం ఆశయాలను, లక్ష్యాలను గురించి పాక్ విదేశాంగమంత్రి మొన్న లండన్‌లో పాకిస్తాన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేకరులతో గోష్ఠిలో వివరించారు.

సాంస్కృతిక, ఆర్థిక, సాంకేతికరంగాలలో ఈ సహకారసాధన నిమిత్తం ఈ మూడు రాజ్యాలు తగు యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోగలవని శ్రీ భుట్టో అన్నారు.

ఇస్తాంబుల్‌లో జులై 20 న జరిగే ఈ సదస్సు వేరుపరి ఈదేశాల ప్రధానులు, విదేశాంగ మంత్రులుగూడా హాజరు కాగలరని ఆయన చెప్పారు.

ఇది 'సెంటో'కు బంటుగా వుండదు, 'సెంటో' అన్నది లేకపోయినా, ఈ రాజ్యాల మధ్య సహకారసాధనం వాంఛనీయ విషయం అని ఆయన చెప్పారు.

బర్మా భారతీయులు

రంగూన్, జులై 16: 1581 మంది బర్మా భారతీయులు వచ్చే ఆదివారంనాడు ఎస్. ఎస్. మొహమెడి అనే నౌకలో భారత్‌కు బయలుదేరుతున్నారు. వీరిలో 1/3 వంతుల మంది మద్రాస్‌లో దిగుతారు.

న్యూఢిల్లీ, జులై 15: సిమెంటు, టెక్స్టైలు పరిశ్రమలకు రెండవ వేతనసంఘాలు లేవు కార్మికులకు సంబంధించి ఒకవేతనసంఘం త్వరలోనే ఏర్పాటు చేయబడవచ్చునని తెలుస్తున్నది.

సమష్టి క్షేత్రాల రైతులకు పెన్షన్లు

కృశ్చేవ్ కొత్త పథకం

మాస్కో, జూలై 16: సోవియట్ యూనియన్‌లో 180 లక్షల మంది కార్మికులకు జీతాలు పెంచాలనీ, సమష్టి వ్యవసాయ క్షేత్రాలలోని రైతులకు పెన్షన్లు ఏర్పరచాలనీ ప్రధాని కృశ్చేవ్ చేసిన ప్రతిపాదనను సోవియట్ పార్లమెంటు ఆమోదించింది.

సోవియట్ ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించే ఈ పథకాలను శ్రీ కృశ్చేవ్ ఇలా ప్రకటించారు. సోవియట్ ప్రజ నిన్నటికంటే నేడు బాగా బ్రతుకుతున్నారు. రేపు ఇంకంటే బాగా బ్రతకాలని కోరుతున్నారు. అట్లా బ్రతుకుతారు కూడాను. అని ఆయన అన్నారు. పెన్షన్ పథకాన్ని పరిశీలించేందుకు 52 మందితో ఒక సంఘం ఏర్పరచబడింది. వచ్చే జనవరినాంది అమలులో పెట్టటానికి వీలుగా ఈ సంఘం తన నివేదికను సమర్పిస్తుంది.

కాళ్ళలో కళ్ళు వుంటే...

అయినప్పటికీ, ఏమిప్రయోజనము. చీకటిలో చూడడానికి వెలుతురు యొక్క అవసరము ఇంకా వుంది. మా మాట నమ్మండి, టార్చ్‌లో ఎవ్రెడీ బ్యాటరీ వేసుకొని, జేబులో పెట్టుకొని తీసుకెళ్ళండి. ■ ఎవ్రెడీ బ్యాటరీ యొక్క వెలుతురు చాలా తేజస్సుతో వుంటుంది మరియు చాలా దూరము వరకు వ్యాపిస్తుంది. ఈ వెలుతురుని మీరు సునాయాసంగా ఎక్కడికైనా తీసుకెళ్ళ గలరు. ఎప్పుడు కావాలంటే, ఎక్కడ కావాలంటే. బటన్‌ని నొక్కగానే వెలుతురు! మీరు కూడా ఎవ్రెడీ బ్యాటరీని ఉపయోగించండి.

25

చీకటిలో మీ చెలికాడు — ఎవ్రెడీ

BI-EB-7 TEL

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad 42703.